# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




**Take up one idea**

Make that one idea your life; dream of it; think of it; live on that idea. Let the brain, the body, muscles, nerves, every part of your body be full of that idea, and just leave every other idea alone. This is the way to success, and this is the way great spiritual giants are produced."?

**Swami Vivekananda**


సంపుటి :01 సంచిక: 1 ఆదివారం 05 ఫిబ్రవరి 2023 ఎం. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


## ప్రముఖ గాయని వాణీ జయరాం కన్నుమూత



**చెన్నై**

సినీ పరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సింగర్ వాణీ జయరాం (78) హఠాన్మరణం చెందారు. శనివారం నాడు చెన్నైలోని తన నివాసంలో అనారోగ్యంతో ఆమె తుదిశ్వాస విడిచారు. కళాతపస్వీ విశ్వానాథ్ మరణం నుంచి కోలుకోకముందే వాణిజయరాం మరణంతో మరోసారి సినీ పరిశ్రమ విషాదంలోకి వెళ్లింది. వాణీజయరామ్ అసలు పేరు కలైవాణి. తమిళనాడులోని వెల్లూరులో 1945 నవంబర్ 30న జన్మించారు. ఆమె 1971లో తన ప్రస్థానాన్ని ప్రారంభించి ఐదు దశాబ్దాలుగా కొనసాగిస్తున్నారు. ఆమె సుమారు వేయి సినిమాలలో 20,000 పాటలకు నేపథ్యగానం చేశారు. ఆమె దాదాపు వేయ్యి సినిమాల్లో ఇరవై వేలకు పైగా పాటలు పాడారు. తెలుగు, తమిళంతో సహా వివిధ భాషల్లో 5 దశాబ్దాలుగా వాణీ జయరాం వెండితెరకు తన గ్రాత్రాన్ని అందించారు. ఇక సినీ పరిశ్రమకు ఆమె చేసిన కృషికి గానూ ఇటీవల భారత ప్రభుత్వం ఆమెకు పద్మ భూషన్ అవార్డును ప్రకటించింది. అయితే అవార్డు ఆమె అందుకోకముంద వాణీ మృతి చెందడం విచారకరం. తెలుగు తమిళంలో సహా పలు భాషల్లో ఆమె పాటలు పాడారు.

# భారీ బడ్జెట్ కు సిద్ధమవుతున్న సర్కార్

**హైదరాబాద్ :**

తెలంగాణ బడ్జెట్‌ను ఆరో తేదీన సభలో పెట్టాలని నిర్ణయించారు. ఆర్థిక మంత్రి హరీష్ రావు బడ్జెట్ ప్రవేశపెడతారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశం జరిగింది. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 6న రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. 8న బడ్జెట్, పద్దులపై చర్చించనున్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై శనివారం అసెంబ్లీలో చర్చ చేపట్టనున్నారు. ఈ నెల 5, 7 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. ఈనెల 12 వరకు తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగనున్నాయి. ఎనిమిదో తేదీన మరోసారి బీఏసీ సమావేశం అయి తదుపరి ఎజెండాను ఖరారు చేయనున్నారు. బడ్జెట్‌ను ఆమోదించేందుకు ఈ నెల 5న ఉదయం 10.30 గంటలకు సీఎం కేసీఆర్ అధ్యక్షతన ప్రగతి భవన్ లో కేబినెట్ సమావేశం జరగనుంది. అసెంబ్లీ బడ్జెట్ పై చర్చించి, కేబినెట్ ఆమోదం తెలపనున్నారు. దీంతో పాటు బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించనున్నారు. తెలంగాణ అసెంబ్లీలో 6వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్ట నున్నారు. ఎన్నికల ఏడాది కావడంతో భారీ బడ్జెట్ తో రాబోతోంది బీఆర్ఎస్ ప్రభుత్వం. దాదాపుగా 3లక్షల కోట్ల రూపాయలతో బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఉదయం అసెంబ్లీలో గవర్నర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నమస్కరించి గవర్నర్



తమిళిసైకి స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై తెలుగులో కాళోజీ మాటలను ప్రస్తావిస్తూ ప్రసంగం మొదలుపెట్టారు. ప్రభుత్వం అందించిన ప్రసంగాన్ని ఆమె యథాతథంగా చదివారు.తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆమె అన్నారు. దేశ ధాన్యాగారంగా తెలంగాణ ఆవిర్భవిస్తోందని చెప్పారు. సీఎం కేసీఆర్ పరిపాలన దక్షత, ప్రజాప్రతినిధుల కృషితో రాష్ట్రం ముందుకెళ్తోందన్నారు. తెలంగాణ అపూర్వ విజయాలను సాధించిందన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాతో తెలంగాణ విరాజిల్లుతోందని, తాగునీటి సమస్యల కోసం తల్లడిల్లిన పరిస్థితుల నుంచి తెలంగాణ బయటపడిందని తెలిపారు. గ్రామాల్లో ఇంటింటికి ఉచిత తాగునీటి సరఫరా జరుగుతోం దని అన్నారు. ఒకప్పుడు పాడుబడిన తెలంగాణ గ్రామాలు ఇప్పుడు కళకళలా డుతున్నాయని హార్షం వ్యక్తం చేశారు. పంట పెట్టుబడి సాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతుబీమా పథకం ద్వారా రూ.5 లక్షలు అందిస్తు న్నామని, రైతులు పండించిన ప్రతిగింజ ను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంద న్నారు. రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధిపై దేశవ్యాప్త చర్చ జరుగుతోందన్నారు. 2020-21 నాటికి 2,126 యూనిట్లకు తలసరి విద్యుత్ వినియోగం పెరిగిందని చెప్పారు. చరిత్రలో తొలిసారి దళితబంధుతో రూ.10 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. తెలంగాణలో మెడికల్ కాలేజీలు 17కు పెంచామని, మరో 9 ఏర్పాటు చేస్తామన్నారు. పెన్షన్ దారుల వయో పరిమితి 57 ఏళ్లకు తగ్గించామని, ఎస్టీలకు 10% రిజర్వేషన్లు ఇచ్చామన్నారు. మరోవైపు కుల వృత్తులను ప్రోత్సహిస్తున్నామని ప్రస్తావిం చారు.

## ములుగులో ఘోర ప్రమాదం..




**ములుగు**

జిల్లాలో శనివారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. కరెంట్ స్తంభాన్ని ఢీ కొట్టి ఆటో బోల్తా పడింది. ఈ ఇద్దరు మహిళలు మృతి చెందారు. తాడ్వాయి మండలం బయకపేట క్రాస్ వద్ద ఉదయం పూట ఈ ఘటన చోటు చేసుకుంది. గోవిందరావుపేట మండలం మొద్దుల గూడెంకు చెందిన మహిళలు మిర్చి తోటలో ఏరివేత పనికి వెళు ండగా.. ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతుల్ని బానోతు జ్యోతి (40) ఎల్లబోయిన సునీత( 30)గా గుర్తించారు. గాయపడ్డ నలుగురిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం వీళ్లకు ములుగు ఆసుపత్రిలో చికిత్స అందుతోంది.



# మోడీకి ఎదురు లేదు

**న్యూఢిల్లీ :**

ప్రధాని నరేంద్ర మోదీ పాపులారిటీ రోజురోజుకీ పెరుగుతోంది. విదేశాల్లోనూ ఆయనకు మంచి క్రేజ్ ఉంది. ఇప్పటికే కొన్ని సర్వేలు ప్రధాని మోదీ ది బెస్ట్ పీఎం అంటూ కితాబునిచ్చాయి. ఇప్పుడు మరో రిపోర్ట్ కూడా ఇదే విషయం వెల్లడించింది. మార్నింగ్ కన్సలంట్ సర్వేలో ప్రపంచంలోనే టాప్ లీడర్‌గా ర్యాంకు సాధించారు నరేంద్ర మోదీ. మొత్తం 22 దేశాల టాప్ లీడర్స్‌నీ వెనక్కి నెట్టి మోదీ ముందంజలో నిలిచారు. ఈ సర్వేలో మోదీకి అత్యధికంగా 78% రేటింగ్ వచ్చింది. ఈ ఏడాది జనవరి 26 నుంచి 31 వరకూ సర్వే చేపట్టి...ఈ ర్యాంకులు వెలువరించారు. ఈ లిస్ట్‌లో భారత ప్రధాని మోదీ తరవాత...మెక్సికో అధ్యక్షుడు లోపెజ్ ఒబ్రడార్ రెండో స్థానంలో ఉన్నారు. ఆయనకు 68% మంది ఓటు వేశారు. ఆ తరవాత ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ మూడో స్థానం దక్కించుకున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు ఆరో స్థానం దక్కింది. ఆయనకు కేవలం 40% మంది ఓటు వేసినట్టు సర్వే వెల్లడించింది. బైడెన్ తరవాత కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో ఏడో స్థానంలో ఉన్నారు. ఇక భారత సంతతికి చెందిన బ్రిటన్ ప్రధాని రిషి సునక్ పదో స్థానానికి



(మిగతా 2లో)


# వైఎస్ వివేకా హత్య కేసులో దూకుడు

**కడప :**

వై ఎస్ వివేకా హత్య కేసులో సీబీఐ అధికారులు కడప సెంట్రల్ జైల్ గెస్ట్ హౌస్‌లో ఆరున్నర గంటల పాటు ఇద్దర్ని ప్రశ్నించారు. విచారణకు సీఎం జగన్ ఓఎస్డీగా పని చేస్తున్న కృష్ణమోహన్ రెడ్డి, అలాగే తాడేపల్లిలో సీఎం క్యాంప్ ఆఫీసులో పని చేసే నవీన్ అనే వ్యక్తి హాజరు అయ్యారు. ముందుగా కృష్ణమోహన్ రెడ్డి సీబీఐ ఎదుట హాజరయ్యారు. నవీన్ విచారణకు వచ్చినట్లుగా స్పష్టత లేదు కానీ..


(మిగతా 2లో)

# దోడా జిల్లాల్లో జోషి మఠ్ ప్రకంపనలు

**శ్రీనగర్ :**

జమ్ముకశ్మీర్‌లోని దోడ (ఆనీటజీ)జిల్లాలోనూ జోషిమఠ్ లాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయి. ఆరు బిల్డింగ్‌లకు పగుళ్లు వచ్చినట్టు అధికారులు వెల్లడించారు. మరి కొన్ని భవనాలూ ప్రమాదకర స్థితిలో ఉన్నాయని చెప్పారు. వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని చూస్తున్నట్టు తెలిపారు. "దోడ జిల్లాలోని కొన్ని ఇళ్లకు పగుళ్లు వచ్చాయి. డిసెంబర్


(మిగతా 2లో)




## భూమ అఖిలప్రియ గృహ నిర్బంధం



**నంద్యాల**

ఆళ్లగడ్డలో ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ మాజీమంత్రి భూమా అఖిలప్రియను పోలీసులు హౌస్ అరెస్టు చేసారు. ఈ నేపథ్యంలో భూమా అఖిలప్రియ ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇవాళ మధ్యాహ్నం మూడు గంటలకు నంద్యాలలోని గాంధీ చౌక్ వద్ద ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి అవినీతి అక్రమాలను ఆధారాలతో సహా బయట పెడతానని ఆమె సవాల్ చేసిన విషయం తెలిసిందే. దాంతో భూమా అఖిలప్రియ నంద్యాల వెళ్లకుండా ఆళ్ళగడ్డలోనే గ్రుహ నిర్భందం చేసారు. అనుమతి లేకుండా బహిరంగ చర్చకు ఏర్పాట్లు చేశారని భూమా అఖిలప్రియ ప్రైవేటు కార్యదర్శికి రాత్రి నోటీసులు జారీ చేసారు.

# గుత్తి ప్రజల ఆరాధ్య దైవం.... గూళ్ళపాలెం హంపన్న..!

గూళ్ళపాలెం హంపన్న ( టెంపరి హంపన్న ) 1893లో నేటి ఆంధ్రప్రదేశ్లోని గుంతకల్లు గ్రామంలో ఆంగ్లేయ సైనికుల బలాత్కార ప్రయత్నం నుంచి ఇద్దరు భారతీయ స్త్రీలను కాపాడే ప్రయత్నంలో ప్రాణం కోల్పోయిన వ్యక్తిగా పేరొందారు. ఆయన మరణానంతరం నడచిన హత్యకేసు సుప్రసిద్ధమై, చివరకు నిందితులైన ఆంగ్లేయ సైనికులను నిర్దోషులుగా కోర్టు ప్రకటించడం వివాదాస్పదమైంది.

## మరణం

హిందూపత్రికలో 1893-96లో ఈ కేసుకు సంబంధించి వచ్చిన వివిధ కథనాల ప్రకారం 1893లో గుంతకల్లు రైల్వేస్టేషన్ మీదుగా సికింద్రాబాద్ వెళ్తున్న ఆంగ్ల సైనికుల పటాలంలోని కొందరి దుష్ప్రవర్తనను, ప్రతిఘటించినందుకు రైల్వేగేటు కావలి (కీపర్) అయిన హంపన్నను కాల్చి చంపారు. వెల్లింగ్టన్ నుంచి సికిందరాబాద్ వెళ్ళేదారిలో గుంతకల్లు వద్ద బ్రిటిష్ పటాలం రైలు మారాల్సిరావడంతో వారు ఒక మిలటరీ బంగళాలో దిగారు. సాయం సమయంలో కొందరు మద్యపానం సేవించి ఆ దారిగా వెళ్తున్న ఇద్దరు ఆడపడుచులపై అత్యాచార యత్నం చేశారు. దానితో వారిద్దరూ పారిపోయి రైల్వేగేట్ కీపర్ హంపన్న శరణుకోరి, ఆయనకు కేటాయించిన చిన్న గదిలో దాక్కున్నారు. గది తలుపులు విరగ్గొట్టబోయి సాధ్యం కాకపోవడంతో తమను వారిస్తున్న హంపన్నను తుపాకీతో కాల్చి బంగళాకు పారిపోయారు. తుపాకీ పేలుడుకు దగ్గరలో రోడ్డు మేస్త్రీ, రైల్వేపోలీసులు కూడా అక్కడికి వచ్చారు. ఆ రాత్రి జరిగిన గుర్తింపు కార్యకలాపంలో హంపన్న తానున్న నీరసస్థితిలో కాల్చిన వారిని గుర్తించలేకపోయారు. తరువాత గుత్తి లోని మద్రాస్ ఆసుపత్రి కి ఎద్దుల బండి పై హంపన్న ను గుత్తి కి తీసుకొని వెళ్ళారు. బ్రిటిష్ డాక్టర్ల నిర్లక్ష్యం తో తర్వాతి రోజు పొత్తి కడుపు కింద ఇరుక్కున్న తుపాకీ గుండు ప్రభావం వల్ల హంపన్న మరణించారు.

## న్యాయవిచారణ

ఈ సంఘటన గురించి గుత్తి పట్టు కేశవపిళ్ళై (దీవాన్ బహదూర్ పట్టు కేశవ పిళ్ళై, అక్టోబరు 8, 1860 - మార్చి 28, 1933) హిందూ పత్రికకు వార్త పంపగా అది ప్రముఖంగా ప్రచురింపబడింది. అప్పట్లో కేశవపిళ్ళై గుత్తిలో సెకెండ్ గ్రేడ్ ప్లీడర్గా ప్రాక్టీసు చేసేవారు. బ్రిటిష్ సైనికులకు వ్యతిరేకంగా వాదించారు. హిందూ పత్రికలో రావడంతో ఇంగ్లీషువారు ఆంగ్లేయులకు ఏర్పరిచిన ప్రత్యేకమైన ప్రతిపత్తులతో కూడిన కోర్టులో విచారణ జరిపించారు. అక్కడ ఉన్న జ్యూరీ వారిలో అధికభాగం ఆంగ్లేయులు, మిగిలిన కొందరు వారిపై జీవనము ఆధారపడిన దుబాసీలు. కోర్టులో ఆ స్త్రీలు వ్యభిచారులని, హంపన్న వ్యభిచరింపజేసే వ్యాపారియని వ్యభిచారం విషయంలో డబ్బు ఎక్కువ తక్కువల్లో తమను కొట్టవచ్చాడని, ఆత్మ రక్షణార్థం తాము కాల్చామని వాదించారు. వాదనలు నడుస్తూండగానే ఈ కేసుకు వ్యతిరేకంగా హిందూ పత్రికలో చాలా వార్తలు, అభిప్రాయాలు వచ్చాయి. చివరకు ఈ కేసులో వ్యభిచార వ్యవహారంలో తేడా రావడంతోనే ఈ ఘటన జరిగిందని, హంపన్న అమాయకుడేమీ కాదన్న వ్యాఖ్యలు చేస్తూ ఈ నేపథ్యంలో ఆంగ్ల సైనికుల దోషం ఏమీ లేదని తేల్చి, నిర్దోషులుగా విడిచిపెట్టాయి. చరిత్రకారుడు దిగవల్లి వేంకట శివరావు వ్యాఖ్య ప్రకారం ఏ కారణంగా హత్య చేసినా, దాని శిక్షా కాలంలో తేడా రావచ్చును కానీ మొత్తంగా మరణానికి కారకులదే తప్పు లేదనడం తగదు. ఇది జాత్యహంకారానికి ఉదాహరణ అంటూ హిందూ దినపత్రిక తీవ్రంగా ఖండించింది. తీర్పు చాలా బాగుందని మద్రాసు మెయిల్ పత్రిక సంతోషం వ్యక్తం చేసింది.



## స్మారక చిహ్నం

స్థానికులు వీరుడైన హంపన్నపై ఇటువంటి ఘోరారోపణ చేయడాన్ని సహించలేక ఓ స్మారక చిహ్నం నిర్మించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. దీనికి హిందూ పత్రిక సహకరించి, తమ పత్రిక ద్వారా విరాళాల కోసం ప్రయత్నాలు సాగించింది. గ్రామస్థులు, హిందూపత్రికవారూ విరాళాలిచ్చిన దాతల సహకారంతో గుత్తి నడి బొడ్డు లో హంపన్న స్మారక చిహ్నాన్ని నిర్మించారు. స్మారక సంఘం వారు స్మారక చిహ్నం నిర్మాణానికి తొమ్మిది చదరపుటడుగుల స్థలాన్ని కొనుగోలు చేసి ఆ స్థలంలో హంపన్న అస్థికలు పాతిపెట్టి, దానిపై ఏడడుగుల ఎత్తుగల రాతిస్తంభం నిలబెట్టి, దానికి ఓ స్మారక ఫలకాన్ని వ్రాయించి పెట్టారు. చుట్టూ ఆవరణ గోడ కూడా కట్టించారు. స్మారక ఫలకంపై ఆంగ్లంలో ఈ క్రింది విధంగా చెక్కారు. "Here lie the remains of Goolapalien Hampanna, the Gatekeeper, who while defending two Hindu women against a party of European soldiers near the Guntakkal rest camp was shot by one of them on October 4, 1893. He died here on October5. Raised by European and Indian admirers"

"గుంతకల్లు విశ్రాంతి శిబిరము దగ్గర ఐరోపా సైనికుల బారి నుండి ఇరువురు స్త్రీలను రక్షించుటలో నొక సైనికుని వలన 1893 అక్టోబరు 4వ తేదీన తుపాకితో కాల్చబడి 5వ తేదీన ప్రాణములను బాసిన హంపన్న అస్థికల లిక్కడ భూస్థాపితము చేయబడినవి" అని వ్రాయించారు.

## ప్రభుత్వ ప్రతిఘటన

స్మారకచిహ్నం ఏర్పాటు తమకు అవమానకరమని కొందరు బ్రిటీష్ అధికారులకు తోచి స్థల విక్రయం రద్దుచేయాలని ప్రయత్నించారు. కాని వ్రాయించిన దస్తావేజు విస్పష్టముగా నుండడం, దానిలో కూడా స్థలం కొనుగోలు స్మారక చిహ్నం నెలకొల్పేందుకేనన్న సంగతి వ్రాసివుండడం కారణాలతో ఏమీ చేయలేకపోయారు. డిప్యూటీ పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ సూపరింటెండెంట్ అయిన లెగ్గట్ ఈ స్మారక చిహ్నాన్ని చూసి చాలా ఆగ్రహించారు. దీనిని ఎలాగైనా తొలగించాలని సిఫారసు చేస్తూ మద్రాసు ప్రభుత్వం వారికి వ్రాశారు. గుత్తి విలేఖరియైన కేశవపిళ్ళైపై రాజద్రోహ నేరం కింద కేసు నమోదుచేయాలని ప్రయత్నాలు చేశారు. ఐతే ఇవేవీ జరగలేదు. మద్రాసు గవర్నర్ వెన్లక్ ప్రభుత్వం హంపన్న స్మారక చిహ్నం ఏమీ చేయరాదన్న ఉత్తర్వు చేసింది. ఈ సంఘటనతో హంపన్నతో పాటుగా గుత్తి కేశవపిళ్లే కూడా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించారు.

**క్రీ.శే.బత్తుల వెంకటరామిరెడ్డి సీనియర్ జర్నలిస్ట్...**

**విజయ్ భాస్కర్ గుత్తి సంరక్షణ సమితి అధ్యక్షుడు... గుత్తి.. బొమ్మిశెట్టి రమేష్ రచయిత మైదుకూరు కడప జిల్లా**

# వైఎస్ వివేకా హత్య కేసులో దూకుడు

( మొదటిపేజీ తరువాయి)

ఆయన సెంట్రల్ జైలుకు వచ్చారని..ఆయనను కూడా రహస్యంగా సీబీఐ ప్రశ్నించిందని చెబుతున్నారు. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. సెంట్రల్ జైల్ గెస్ట్ హౌస్ లో భారీ భద్రత నడుమ విచారణ జరుగింది. కృష్ణమోహన్ రెడ్డితో పాటు కడప సెంట్రల్ జైల్లో ఇప్పటికే రిమాండ్ లో ఉన్న దేవిరెడ్డి శంకర్ రెడ్డి, యాదాటి సునీల్, ఉమా శంకర్ రెడ్డి లను సిబిఐ విచారించే అవకాశం ఉంది. వైఎస్ వివేకా హత్య జరిగిన రోజు.. ఎంపీ అవినాష్ రెడ్డి కాలే డేటాను సీబీఐ పరిశీలించినట్లుగా తెలుస్తోంది. ఇటీవల అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు ప్రశ్నించారు. ఆ తర్వాత విచారణలో వెల్లడైన అంశాలను బట్టి నవీన్ , కృష్ణమోహన్ రెడ్డిలకు నోటీసులను సీబీఐ జారీ చేసింది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతి ఫోన్లను నవీన్ అటెండ్ చేస్తూంటారని చెబుతున్నారు. గతం నుంచి జగన్ వద్ద పని చేస్తున్న కృష్ణమోహన్ రెడ్డికి వైఎస్ఆర్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఓఎస్డీగా నియమించారు. వీరిద్దరిని ఆరు గంటల పాటు ప్రశ్నించడంతో తర్వాత సీబీఐ ఎలాంటి అడుగు వేయబోతోందోనన్న ఆసక్తి ప్రారంభమయింది. వివేకా హత్య కేసు విచారణను ఇప్పటికే హైదరాబాద్ కోర్టుకు తరలించారు. వైఎస్ వివేకా హత్య కేసు అధికారికంగా సీబీఐ కోర్టుకు బదిలీ అయింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వైఎస్ వివేకా హత్య కేసులో విచారణ ప్రక్రియ సీబీఐ కోర్టు ప్రారంభించింది. వైఎస్ వివేకా హత్య కేసులో ప్రధాన, అనుబంధ ఛార్జ్ షీట్ విచారణకు స్వీకరించింది. వైఎస్ వివేకా హత్య కేసుకు ూఅ/01/2023 నంబరు కేటాయించింది. హత్య కేసులో ఐదుగురు నిందితులకు సమన్లు జారీ చేసింది. ఎర్ర గంగిరెడ్డి, వై.సునీల్ యాదవ్, జి.ఉమాశంకర్ రెడ్డి, షేక్ దస్తగిరి, డి.శివశంకర్ రెడ్డికి ఈ సమన్లు వెళ్లాయి. వీరిలో నలుగురు జైల్లో ఉండగా.. ఒక్క ఎర్ర గంగిరెడ్డి మాత్రం బెయిల్ పై ఉన్నారు. ఆయన బెయిల్ రద్దు చేయాలన్న పిటిషన్ తెలంగాణ హైకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. ఫిబ్రవరి 10న విచారణకు హాజరు కావాలని నిందితులను ఆదేశించింది. అలాగే నిందితుల్ని కూడా కడప జైలు నుంచి హైదరాబాద్ తరలించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# దోడా జిల్లాల్లో జోషి మఠ్ ప్రకంపనలు

( మొదటిపేజీ తరువాయి)

నాటికే ఈ పరిస్థితులు కనిపించాయి. ముందుగా ఓ ఆరు ఇళ్లకు పగుళ్లు గుర్తించాం. ఇవి క్రమంగా పెరుగుతున్నాయి. ఈ ప్రాంతం కుంగిపోతోంది" ప్రస్తుతం ప్రమాదకర స్థితిలో ఉన్న భవనాల్లోని వాళ్లను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. జియాలజిస్ట్లతో పాటు మరి కొంత మంది నిపుణులు ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. పగుళ్లకు కారణాలేంటో అని ఆరా తీస్తున్నారు. ఇక ఉత్తరాఖండ్లోని జోషిమఠ్లో పరిస్థితులు దిగజారుతున్నాయి. దాదాపు 863 ఇళ్లకు పగుళ్లు వచ్చాయి. వీటిలో 181 ఇళ్లను ప్రమాదకర స్థితిలో ఉన్నట్టు గుర్తించారు. ఈ ప్రాంతం కాంటూర్ మ్యాప్ను త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా మేజిస్ట్రేట్ ఆర్డబ్ల్యుడీని ఆదేశించారు. బాధిత ప్రజల నుంచి సలహాలను తీసుకున్న తర్వాత, ప్రజల తరలింపుపై ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. శనివారం జోషిమఠ్ లో వాతావరణం అనుకూలించడంతో భవనాల కూల్చివేత పనులు తిరిగి ప్రారంభమయ్యాయని తెలిపారు. జేపీ కాలనీ సమీపంలో నీటి విడుదలను 136 ఎల్పీఎమ్లకు తగ్గించినట్లు అధికారులు తెలిపారు. జేపీ కాలనీకి నీటి విడుదల మొదట్లో 540 ఎల్పీఎమ్గా ఉంది. ఇది గణనీయంగా తగ్గడం సానుకూల సంకేతం అని డిజాస్టర్ మేనేజ్మెంట్ సెక్రటరీ రంజిత్ కుమార్ సిన్హా తెలిపారు. మంచు భారీగా కురుస్తుడడం, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా శుక్రవారం కూల్చివేత నిలిపివేశామన్నారు. భారీగా మంచు కురుస్తుండడం వల్ల తాత్కాలిక సహాయ శిబిరాల్లో నివసిస్తున్న ప్రజల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జోషిమఠ్లోని బాధిత ప్రజలకు సహాయం అందిస్తున్నామని సీఎం పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. ఉత్తరాఖండ్ లోని చమోలీ జిల్లాలోని హిమాయాల ఏటవాలు ప్రాంతంలో కట్టిన గ్రామం జోషి మఠ్ తర్వాత ఇతర ప్రాంతాల్లోనూ కొండచరియలు విరిగిపడటం కలవరపాటుకు గురి చేస్తోంది. జోషిమఠ్ నుండి దాదాపు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న సెలాంగ్ గ్రామం పరిస్థితి కూడా దాదాపు జోషి మఠ్ లాగానే ఉంది.


# మోడీకి ఎదురు లేదు

( మొదటిపేజీ తరువాయి)

పరిమితమయ్యారు. టాప్ వరల్డ్ లీడర్స్ జాబితాలో ఆయనకు 30% ఓట్లు దక్కాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్11వ స్థానంలో ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా రోజుకు 20 వేల మందిని ఇంటర్వ్యూ చేసిన మార్నింగ్ కన్సలంట్ ఈ ర్యాంకులు వెల్లడించింది. ఈ ఇంటర్వ్యూలు చేసిన సమయంలో వాళ్లు ఇచ్చిన సమాధానాల ఆధారంగా లిస్ట్ తయారు చేశారు. అమెరికాలో 45 వేల మందిని ఇంటర్వ్యూ చేశారు. మిగతా దేశాల్లో ఈ సంఖ్య 500-5 వేల మందిని ఇంటర్వ్యూ చేశారు. దేశంలో 30 రాష్ట్రాల ముఖ్యమంత్రుల్లో ఎవరు బెస్ట్..? అని ఓ సర్వే చేపట్టగా...ఇందులో ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకున్నారు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్. తన పని తీరుతో, సంచలన నిర్ణయాలతో ఎప్పుడూ వార్తల్లో ఉండే ఆయన...ఉత్తమ ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారు. సీఓటర్, ఇండియా టుడే చేసిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. మూడ్ ఆఫ్ ది కంట్రీ పేరుతో చేసిన ఈ సర్వేలో బెస్ట్ సీఎం ఎవరు అని ప్రశ్నించగా...ఎక్కువ మంది యోగి ఆదిత్యనాథ్ పేరు చెప్పారట. సర్వే ప్రకారం మొత్తం 39.1% మంది ప్రజలు బెస్ట్ సీఎం క్యాటగిరీలో "యోగి ఆదిత్య నాథ్"కే ఓటు వేశారు. యోగి తరవాత ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఉన్నారు. 16% మంది కేజ్రీవాల్కు ఓటు వేశారు.

# ఆర్ ఎ ఆర్ ఎస్ భూములను వైసిపి పార్టీ కార్యాలయానికి అప్పగిస్తే చూస్తూ ఊరుకోము

**నంద్యాల**




వేలాది మంది రైతులకు సేవలందిస్తున్న ఆర్ ఎ ఆర్ ఎస్ భూములను వైసిపి పార్టీ కి ధారా దత్తం చేస్తే చూస్తూ వూరుకునే ప్రసక్తి లేదని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మ నంద రెడ్డి స్పష్టం చేశారు. శనివారం నాడు ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఆర్ ఎ ఆర్ ఎస్ స్టాఫ్ క్వార్టర్స్ కి సంభందించిన 3ఎకరాల భూమిని వైసిపి కార్యాలయానికి కేటాయించేందుకు వైసిపి ప్రభుత్వం అధికారులు పావులు కదుపుతున్నట్లు పత్రికల్లో వచ్చిన వార్తలపై మాజీ ఎమ్మెల్యే భూమా తీవ్రంగా స్పందించారు..ఎం ఎల్ ఏ శిల్పా ఇప్పటికే తమ స్వార్థం కోసం ఆర్ ఏ ఆర్ ఎస్ భూముల్లో మెడికల్ కాలేజ్ నిర్మాణానికి శ్రీకరం చుట్టారని.. భీమవరం రస్తాలో 70ఎకరాలు ప్రభుత్వ భూమిని కళాశాలకు వినియోగించాలని తాము చేసిన సూచన సైతం పక్కనపెట్టి తాము మెడికల్ కాలేజ్ కి అడ్డు వస్తున్నట్లు ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు ఏకంగా స్టాఫ్ నీ కూడా ఖాళీ చేయించేందుకు చేస్తున్న ప్రయత్నాలు తాము అడ్డుకుంటాం అన్నారు. ఇప్పటికైనా శిల్పా స్వార్థం కోసం ఆర్ ఏ ఆర్ ఎస్ ను తరలించే ప్రయత్నం మానుకుని రైతులకు అండగా ఉండాలని లేకుంటే రైతుల మద్దతు తీసుకొని ఆందోళన చేస్తామని భూమా హెచ్చరించారు.

# ఎన్టీఆర్ కాలనీలో ఎమ్మెల్యే పర్యటన

**కంచికచర్ల**

కంచికచర్ల బైపాస్ సమీపంలో సుమారు 20 ఏళ్ల క్రితం మంజూరైన ఎన్టీఆర్ కాలనీ ఇళ్ల స్థలాలను జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివారం పరిశీలించారు. 2003లో 715 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు అప్పటి ప్రభుత్వం మంజూరు చేసింది. లబ్దీదారులుఅప్పట్లో పాక్షికంగా ఇళ్ల నిర్మాణం చేపట్టారు. కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో అప్పటినుంచి కాలనీ నిరుపయోగంగా మారింది. "గడపగడపకు- మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుకు కాలనీవాసులు కి సమస్యను విన్నవించారు.
ప్రజలు విన్నవించిన సమస్యను అయన జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇళ్ల



స్థలాలు పొందిన లబ్ధిదారులతో కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డీవో సమావేశం అయ్యారు. స్థలాలు పొందిన లబ్ధిదారులతోపాటు లబ్ధిదారుల వద్ద కొనుగోలు చేసిన వారికి న్యాయం చేస్తామని కలెక్టర్ తెలిపారు. గతంలో ఇళ్ల స్థలాలు మంజూరు అయినప్పటికీ పట్టాలు లభించని లబ్ధిదారులందరికీ ఇళ్లపట్టాలు అందజేస్తామని అన్నాఉ. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో ఈ కాలనీ లబ్ధిదారులు ఉండేలా ప్రభుత్వానికి నివేదిస్తామని అన్నారు.
జగనన్న కాలనీలో ఉండే విధంగా ఈ కాలనీ లబ్ధిదారులకు ఇల్లు నిర్మించుకునేందుకు మౌలిక సదుపాయాల కల్పన విషయమై స్టేట్ కమిటీలో నివేదించి చర్యలు తీసుకుంటామని అన్నారు.
రెవెన్యూ సిబ్బందికి లబ్ధిదారులందరూ తమ ఆధార్ -రేషన్ కార్డు లు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం ఈ కాలనీకి వర్తిస్తే జగనన్న కాలనీ వలే రోడ్లు కరెంటు తాగునీరు తదితర వనరులు సమకూరుతాయని లబ్ధిదారులకు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీపీ, జడ్పిటిసి, మండల కన్వీనర్, వార్డు సభ్యులు ,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నవీన్ ఎవరు...?

**కడప :**

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తాజాగా వెలుగులోకి వచ్చిన నవీన్ అనే పేరుపై అంతా ఆసక్తిగా అరా తీస్తున్నారు. 2019లో వివేకానందరెడ్డి హత్య జరిగిన తర్వాత వైఎస్ అవినాష్ రెడ్డి రెండు ఫోన్ నంబర్లతో ఎక్కువ సార్లు మాట్లాడినట్లు గుర్తించిన సిబిఐ అధికారులు, ఆ నంబర్లు ఎవరివని ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలోనే నవీన్ అనే పేరు తెరపైకి వచ్చింది.వివేకా హత్య కేసులో కడప ఎంపీ అవినాష్ రెడ్డిన విచారించింది. గత నెల 28న సిబిఐ కార్యాలయంలో విచారణకు అవినాష్ రెడ్డి హాజరయ్యారు. ఎంపీ అవినాష్‌రెడ్డి ఫోన్ కాల్‌డేటా ఆధారంగా ఈ పేరు వెల్లడైంది. ముఖ్యమంత్రి తాడేపల్లి నివాసంలో అన్ని వేళలా అందుబాటులో ఉండే వ్యక్తి ఎవరనే ఆసక్తి అందరిలో నెలకొంది.నవీన్ కుటుంబం పులివెందులలోని రాజారెడ్డి కాలనీలో నివాసం ఉంటోంది. జగన్మోహన్ రెడ్డి తాత రాజారెడ్డి దగ్గర వీరి కుటుంబం పని చేసేది. ఆ తర్వాత నవీన్ అలియాస్ హరిప్రసాద్, జగన్ దగ్గర పనిచేసేవారు. రాజారెడ్డి కాలంలో హరిప్రసాద్ అలియాస్ గోపరాజు నవీన్ కుటుంబీకులు దోబీ పని చేసేవారని గ్రామస్తులు చెబుతున్నారు. పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలం ఇప్పట్ల గ్రామానికి చెందిన నవీన్ దాదాపు 15ఏళ్లుగా జగన్ దగ్గర పనిచేస్తున్నారు.జగన్‌తో పాటు బెంగళూరు, హైదరాబాద్‌లో లోటస్ పాండ్‌లో ఆయన దగ్గర పని చేశారు. 2018 చివరిలో జగన్ కుటుంబం తాడేపల్లికి మకాం మారినప్పుడు వారితో పాటు ఇక్కడికి చేరుకున్నారు. దాదాపు 15 ఏళ్లుగా వారితోనే ఉంటున్నారు. జగన్ సతీమణి భారతికి వ్యక్తిగత సహాయకుడిగా ఇంటి పనులన్నీ చేసి పెడుతుంటారని సన్నిహితులు చెబుతున్నారు. ఇంటి పనులు చేసిపెట్టడంతో పాటు అన్ని వేళలా అందుబాటులో ఉండటంతో అత్యవసర సమయాల్లో దగ్గరి బంధువులు అతనికే ఫోన్ చేసి సంప్రదిస్తుంటారని చెబుతున్నారు.క్రమంలోనే మాజీ మంత్రి వివేకా హత్య జరిగిన తర్వాత తెల్లవారు జామున తాడేపల్లిలో ఉండే నవీన్‌కు అవినాష్‌రెడ్డి పలుమార్లు ఫోన్ చేసినట్లు కాల్‌డేటా ఆధారంగా సీబీఐ గుర్తించింది. దీంతో నవీన్ ఎవరనే దానిపై సీబీఐ దృష్టి సారించింది. అతని మొదటి పేరు హరిప్రసాద్ కాగా... నవీన్‌గా పేరు మార్చుకున్నట్లు గుర్తించారు. సీబీఐ అధికారులు సోమవారం పులివెందులలో హరి ప్రసాద్ ఎవరని ఆరా తీశారు. వివేకా హత్య తర్వాత తాడేపల్లిలోని ముఖ్యమైన వ్యక్తులతో మాట్లాడేందుకు నేరుగా వారి ఫోన్ నంబర్లను సంప్రదించకుండా నవీన్ నంబరుతో ఎందుకు మాట్లాడారని సిబిఐ విచారిస్తోంది.మరోవైపు నవీన్ అనే వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నివాసంలో పదిహేనేళ్ళుగా పనిచేస్తున్నాడని, ముఖ్యమంత్రి సతీమణి భారతితో తాను మాట్లాడాలన్నా ఇతర నంబర్లు అందుబాటులోకి రాకపోతే నవీన్‌కు ఫోన్ చేస్తానని సుబ్బారెడ్డి చెప్పారు. నవీన్‌కు సిబిఐ నోటీసులు ఇవ్వడంపై స్పందించిన సుబ్బారెడ్డి, నోటీసులు ఇస్తే విచారణకు హాజరవుతాడని అందులో తప్పేముందని చెప్పారు. ఈ విషయాన్ని పత్రికల్లో భూతద్దాల్లో చూపించారని సీబీఐ కార్యాలయంలో అవినాష్ రెడ్డి, సీబీఐ అధికారులు మాత్రమే ఉన్నప్పుడు అక్కడ జరిగిన విషయాలు పత్రికలకు ఎలా తెలిశాయని ప్రశ్నించారు. ఈ విషయంపై సిబిఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.

# మైనార్టీలతో భారీ బహిరంగసభకు ప్లాన్

**విజయవాడ :**

బీసీ మహాసభ విజయవంతం తర్వాత తాడేపల్లిలో ముస్లిం మైనారిటీ నేతల అంతర్గత సమావేశాన్ని వైఎస్ఆర్సీపీ నిర్వహించింది. దాదాపు వెయ్యిమందికి పైగా మైనారిటీ నాయకులు ఈ సభలో పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి అంజాత్ బాషాతో పాటు కర్నూలు ఎమ్మెల్యే అబ్దుల్ హఫీజ్ ఖాన్, మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నూరి ఫాతిమా, ఎమ్మెల్సీలు ఎండీ రుహుల్లా, ఇసాక్ బాషా, షేక్ మహమ్మద్ ఇక్బాల్, ఖాదర్ బాషా, మరియు వక్ఫ్ బోర్డు చైర్‌పర్సన్ హాజరయ్యారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీల అభ్యున్నతి సాధికారత కోసం చేసిన విస్తృతమైన కృషిని వివరించారు. మూడు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో మైనార్టీల సమగ్రాభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై ప్రధానంగా చర్చించారు. సామాజిక భద్రత, రాజకీయ ప్రాతినిధ్యం, ఉన్నత విద్యకు భరోసా కల్పించారు.

1) ముస్లింల సంక్షేమ కోసం వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం చేసిన కృషిని రాష్ట్రంలోని ప్రతి మైనారిటీ ఇంటికి తీసుకెళ్లాలి.

2) ఉలేమాలు, ఇమామ్‌లు, మౌజాన్‌లు, మసీద్ కమిటీ సభ్యులు, మదర్సా వక్ఫ్ బోర్డ్ నిర్వాహకులను కలిసి వారి ఆకాంక్షలు తెలుసుకోవడానికి కృషి చేయాలి.

3) ముస్లిం మైనార్టీల్లోని ప్రభావవంతమైన కుటుంబాలను, వ్యక్తులను పార్టీ అగ్రనాయకత్వం వ్యక్తిగతంగా కలిసుకుని అభినందించాలి. వైఎస్ఆర్సీపీకి మద్దతు కోరాలి. 4) సీఎం జగన్ సందేశాన్ని అట్టడుగు స్థాయికి తీసుకెళ్లేందుకు సంపూర్ణ మద్దతు కోరేందుకు భారీస్థాయిలో ముస్లిం మైనారిటీ మహా సభ నిర్వహించాలి. ఆంధ్రప్రదేశ్‌లోని ముస్లింలను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సీఎం జగన్ నేతృత్వంలోని ప్రభుత్వం డీబీటీ ద్వారా రూ.10,309 కోట్లు, నాన్-డిబిటి పథకాల ద్వారా రూ.10,053.04 కోట్లు పంపిణీ చేసింది. 2014-2019లో గత ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కేవలం రూ. 2,665 కోట్లు ఖర్చు చేయగా, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గత మూడున్నరేళ్లలో రూ. 20,000 కోట్లకు పైగా ఖర్చు చేసింది. మైనారిటీల కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఖర్చు చేసిన డబ్బు గత టీడీపీ ప్రభుత్వం చేసిన దానికంటే పదిరెట్లు ఎక్కువ అని వైసీపీ నేతలు అంటున్నారు. అంతేకాకుండా పేద ముస్లింల కుటుంబాలు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వ గృహనిర్మాణ పథకాల కింద 3.89 లక్షల ఇళ్లను మంజూరు చేసింది. కరోనా కాలంలో 8.1 లక్షలకు పైగా ముస్లిం కుటుంబాలకు రూ. 81 కోట్ల సహాయం అందించారు. మెరుగైన విద్యావకాశాలను అందించేందుకు అమ్మ ఒడి పథకం కింద 4.73 లక్షల మంది ముస్లిం విద్యార్థులకు రూ. 15,000 ఆర్థికసాయం అందజేశారు. జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా 2.36 లక్షల మందికి, వసతి దీవెన పథకం కింద 2.21 లక్షల మంది ముస్లిం విద్యార్థులు లబ్ధి పొందారు.వైఎస్ఆర్ చేయూత కింద 45 ఏళ్లు పైబడిన 3.07 లక్షల మంది ముస్లిం మహిళలు ఆర్థిక సహాయం పొందారు. వైఎస్ఆర్ సున్న వడ్డీ ద్వారా స్వయం సహాయక సంఘాలలోని 6.66 లక్షల మంది ముస్లిం మహిళలకు ఉచిత రుణాలు అందించారు. జూఖీ షాదీ తోఫా కింద, ముస్లిం వధువులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తానని సీఎం జగన్ హామీ ప్రకారం ఆక్రమణకు గురైన దాదాపు 32,000 ఎకరాల వక్ఫ్ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. కర్నూలులో వక్ఫ్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసింది. ఇమామ్‌ల గౌరవవేతనం నెలకు రూ.10,000 మౌజన్‌ల గౌరవ వేతనం నెలకు రూ.5,000కు పెంచారు.

# నేతలను సముదాయించే పనిలో కాకాణి

**నెల్లూరు :**

నియోజకవర్గ పరిశీలకుడిపై సంచలన ఆరోపణలు చేశారు ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి. సీన్ కట్ చేస్తే, మంత్రి కాకాణి ఇంటిలో ప్రత్యక్షమయ్యారు. ఒకరితో కలసి ఇంకొకరు ఇలా పార్టీ పరువు తీయడమేంటని కాకాణి కాస్త గట్టిగానే క్లాస్ తీసుకున్నట్టు తెలుస్తోంది. ఉదయగిరి నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యేగా మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు. ఆయనతోపాటు నియోజకవర్గ పరిశీలకుడిగా కొడవలూరు ధనుంజయ్ రెడ్డిని ఇటీవల పార్టీ నియమించింది. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా ధనుంజయ్ రెడ్డి కూడా ఉదయగిరిలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయనకు, స్థానిక ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డికి మధ్య విభేదాలొచ్చాయి. దీనిపై చంద్రశేఖర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి మరీ తన ఆవేదన వ్యక్తం చేశారు.చంద్రశేఖర్ రెడ్డి ఆరోపణల తర్వాత, జిల్లాలో ఈ వ్యవహారం మరింత రచ్చగా మారింది. అసలే నెల్లూరు జిల్లాలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో ఇద్దరు ఎమ్మెల్యేలు పార్టీపై తీవ్ర ఆరోపణలు చేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి వ్యాఖ్యలతో నెల్లూరు జిల్లా రాజకీయం వేడెక్కింది. ఈ దశలో చంద్రశేఖర్ రెడ్డి కూడా అసంతృప్త గళం వినిపించే సరికి పార్టీలో అది తీవ్ర చర్చనీయాంశమైంది. దీంతో వెంటనే మంత్రి కాకాణి, చంద్రశేఖర్ రెడ్డిని పిలిపించి మాట్లాడారు.పార్టీ అంతర్గత వ్యవహారాలు మీడియా ముందు మాట్లాడొద్దని ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డికి సూచించారు మంత్రి కాకాణి. పార్టీ వ్యవహారాలు బయటకు వెళ్లడంతో ఇప్పటికే జిల్లాలో పార్టీ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని, ఇలాంటి దశలో మరోసారి ఆరోపణలు చేసి పార్టీని ఇబ్బంది పెట్టొద్దని ఆయన సూచించారు. సమన్వయకర్త ధనుంజయ రెడ్డితో ఇబ్బందులు ఉంటే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు. బుజ్జగిస్తూనేమరోసారి ఇలా చేయొద్దని చంద్రశేఖర్ రెడ్డికి కాస్త గట్టిగానే సూచించారు కాకాణి.ఆమధ్య చంద్రశేఖర్ రెడ్డి భార్యగా నియోజకవర్గ ప్రజలకు పరిచయమైన శాంతి కుమారి అలియాస్ శాంతమ్మ.. కొన్నాళ్లపాటు ఎమ్మెల్యేతో కలసి గడప గడప కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ అధికారుల సమీక్ష, సమావేశాల్లో కూడా ఆమెకు సముచిత స్థానం కల్పించారు ఎమ్మెల్యే. అయితే ఆ తర్వాత మరో కుర్రాడు తాను ఎమ్మెల్యే కొడుకుని అని చెప్పడం, మరో మహిళ కూడా తనకు గౌరవం కల్పించాలనడంతో.. అధిష్టానం ఈ వ్యవహారంపై దృష్టి పెట్టింది. శాంతి కుమారిని అధికారిక కార్యక్రమాలకు తేవొద్దని ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డికి సూచించింది. దీంతో శాంతి కుమారి కూడా ఎక్కడా రాజకీయ కార్యక్రమాల్లో కనిపించడంలేదు. ఆమెను చంద్రశేఖర్ రెడ్డి తన వెంట తీసుకు రావడంలేదు. ఇప్పుడు కొత్తగా నియోజకవర్గ పరిశీలకుడిపై చంద్రశేఖర్ రెడ్డి రాద్ధాంతం చేయడంతో ఉదయగిరి రాజకీయాలు మళ్లీ తెరపైకి వచ్చాయి. కాకాణి సూచనలతో ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి సైలెంట్ గా ఉంటారో లేదో చూడాలి. ఒకవేళ చంద్రశేఖర్ రెడ్డి ఇంకా అసంతృప్తితో ఉంటే మాత్రం ఆ వ్యవహారం అధిష్టానమే తేలుస్తుంది.

# చిన్న తరహా ప్రాజెక్టులతో పంటలు కళకళ

**విజయవాడ :**

రాష్ట్రంలో మధ్య, చిన్న తరహా ప్రాజెక్టుల ఆయకట్టు పంటలతో కళకళలాడుతోంది. ఖరీఫ్ కోతలు పూర్తయినా ప్రాజెక్టుల్లో నీటి నిల్వ గరిష్ట స్థాయిలో ఉంది. దీంతో రబీ పంటలకు ప్రభుత్వం నీటిని విడుదల చేస్తోంది. సమృద్ధిగా నీరు వస్తుండటంతో రైతులు భారీ ఎత్తున పంటలు సాగు చేస్తున్నారు. రాష్ట్రంలో 104.61 లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం ఉంది.భారీ ప్రాజెక్టుల కింద 65.62 లక్షల ఎకరాలు, ఏపీఎస్ఐడీసీ పరిధిలోని ఎత్తిపోతల కింద 7.86 లక్షల ఎకరాలు ఉండగా, చిన్న, మధ్య తరహా ప్రాజెక్టులు, చెరువుల కింద 31.13 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. రాష్ట్రంలో ఎన్నడూ లేని రీతిలో విస్తారంగా వర్షాలు కురవడంతో గోదావరి, కృష్ణా, పెన్నా, నాగావళి, వంశధార, ఏలేరు తదితర నదులు, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించాయి. దాంతో ఎన్నడూ నీటి చుక్క చేరని చిన్న, మధ్య తరహా ప్రాజెక్టులు కూడా నిండిపోయాయి. వాటి కింద ఆయకట్టుకు ప్రభుత్వం నీటిని విడుదల చేస్తుండటంతో రైతులు ఆనందంతో ఉన్నారు.వర్షాభాయ ప్రాంతం అనంతపురం జిల్లాలో పెన్నా బేసిన్‌లోని అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు దశాబ్దాల తర్వాత నిండింది. దేశంలో అత్యల్ప వర్షపాతం నమోదయ్యే వేదవతి (హగరి) దశాబ్దాల తర్వాత ఉరకలెత్తడంతో ఎన్నడూ నిండని భైరవానితిప్ప ప్రాజెక్టు (బీటీపీ) కూడా నిండింది. శ్రీకాకుళం జిల్లాలో సువర్ణముఖి నది ఉప్పొంగడంతో మడ్డువలస ప్రాజెక్టు ఈ ఏడాది రెండుసార్లు నిండింది. రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో దాదాపు అన్ని చిన్న, మధ్యతరహా ప్రాజెక్టులు నిండిపోయాయి.ఇప్పటి వరకు ఎన్నడూ 10 లక్షల ఎకరాలకు కూడా నీరందని చిన్న, మధ్య తరహా ప్రాజెక్టుల ఆయకట్టు.. ఇప్పుడు పూర్తి స్థాయిలో నీరందుకుంటోంది. ఏమాత్రం వృథా కాకుండా యాజమాన్య పద్ధతుల ద్వారా ఆయకట్టు చివరి భూములకూ నీళ్లందించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీనివల్ల ఈ ఏడాది రికార్డు స్థాయిలో పంటలు సాగవుతాయని అంచనా వేస్తున్నారు.

# బడ్జెట్ లో కనిపించని విశాఖ రైల్వే జోన్...

**విశాఖపట్నం :**

ఈ ఏడాది రైల్వే బడ్జెట్‌లోనూ విశాఖపట్నం రైల్వే జోన్ కూత వినిపించలేదు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బుధవారం 2023?24 వార్షిక బడ్జెట్‌లో అంతర్భాగంగా ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్ రాష్ట్రానికి తీవ్ర నిరాశ కలిగించింది. రాష్ట్ర ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ అయిన విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఆచరణలోకి తీసుకువచ్చే అంశంపై కేంద్రం మౌనం దాల్చింది. రాష్ట్ర విభజన చట్టంలో స్పష్టంగా ఇచ్చిన హామీకి కట్టుబడి రైల్వే జోన్‌ను ఆచరణలోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం, వైఎస్సార్‌సీపీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.రైల్వే ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రస్తావించారు. రైల్వే ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి తగిన ప్రాధాన్యం కల్పించాలని నివేదించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కీలక ప్రతిపాదనలతో కూడిన నివేదికను కేంద్రానికి సమర్పించింది. అయినప్పటికీ కేంద్ర వైఖరిలో ఏమాత్రం మార్పు రాలేదు. బడ్జెట్‌లో రైల్వేశాఖకు కేటాయింపులపై పూర్తి వివరాలతో బ్లూ బుక్ వస్తే గానీ రాష్ట్రంలో ఇతర రైల్వే ప్రాజెక్టులపై కేంద్రం విధానమేమిటన్నది స్పష్టం కాదు.బడ్జెట్‌లో రైల్వే శాఖకు కేటాయింపులపై సమగ్ర వివరాలతో 'బ్లూ బుక్' విజయవాడలోని రైల్వే డీఆర్‌ఎం కార్యాలయానికి చేరుతుంది. అది వస్తేగానీ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులపై కేంద్రం కేటాయింపులు ఏమిటన్నది తెలియదు. రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు, కొత్త లైన్ల కోసం సర్వేలు, కొత్త ఆర్వోబీల నిర్మాణం, ప్రత్యేక ఫ్రైట్ కారిడార్ ఏర్పాటు, కొత్త రైళ్ల కేటాయింపులు మొదలైన అంశాలపై అప్పుడే స్పష్టత వస్తుంది. రైల్వే జోన్ ఏర్పాటు ప్రక్రియను కొన్ని నెలల క్రితమే సూత్రప్రాయంగా ప్రారంభించినప్పటికీ.. జోన్ వాస్తవంగా ఆచరణలోకి ఎప్పుడు వస్తుందన్న దానిపై ఈసారి కేంద్ర బడ్జెట్‌లో అయినా స్పష్టత వస్తుందని అంతా ఆశించారు. కానీ ఎలాంటి స్పష్టతను కేంద్రం ఇవ్వలేదు. ఇప్పటికే




విశాఖ కేంద్రంగా 'దక్షిణ కోస్తా రైల్వే జోన్' ఏర్పాటు కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను రైల్వే శాఖ రూపొందించింది. భవనాలు, ఇతర అవసరాలకోసం విశాఖలో దాదాపు 950 ఎకరాలు అందుబాటులో ఉందని పేర్కొంది.రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడితో విశాఖపట్నంలో రైల్వే జోన్ కార్యాలయాల నిర్మాణానికి ఇటీవల రూ.170 కోట్లు కేటాయించింది కూడా. కానీ రైల్వే జోన్ ఆచరణలోకి రావాలంటే సాంకేతికంగా కీలక అంశాలపై కేంద్రం మౌనం వహిస్తోంది. భువనేశ్వర్ కేంద్రంగా ఉన్న తూర్పు కోస్తా రైల్వే జోన్, సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే జోన్‌లతో ఏపీ పరిధిలో ఆస్తుల పంపకం, కొత్త డివిజన్ల ఏర్పాటు, ఉద్యోగుల కేటాయింపు, కొత్త కార్యాలయాల ఏర్పాటు తదితర అంశాలను ఓ కొలిక్కి తీసుకువచ్చి దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఆచరణలోకి తీసుకురావాలి. కానీ.. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఈ విషయాలేవీ కనీసం ప్రస్తావించలేదు. ఒడిశాలో బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసమే ఏపీవిషయంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పరిశీలకులు విమర్శిస్తున్నారు. ప్రధానంగా విశాఖ కేంద్రంగా వాల్తేర్ రైల్వే డివిజన్‌ను కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు డిమాండ్ చేస్తుండగా.. వాల్తేర్ రైల్వే డివిజన్‌ను రద్దు చేసి.. విశాఖపట్నం, విజయవాడ, గుంటూ□రు, గుంతకల్ రైల్వే డివిజన్లతోనే కొత్త జోన్ ఏర్పాటుపై డీపీఆర్‌లో ప్రస్తావించా□రు. దీనిపై విశాఖపట్నంతోపాటు యా□వత్ రాష్ట్రంలో తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యా□యి.విజయవాడ నుంచి విశాఖపట్నం 350 కి.మీ. దూరంలో ఉండగా.. రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఇచ్ఛాపురం 580 కి.మీ. దూరంలో ఉంది. అంతవరకు విజయవాడ రైల్వే డివిజన్‌గా ఏర్పాటు చేస్తే పరిపాలన నిర్వహణ సమస్యలు ఏర్పడతాయి. అందుకే వాల్తేర్ రైల్వే డివిజన్‌ను కొనసాగిస్తూనే విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ కావాలని రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రస్తు□తం తూర్పు కోస్తా జోన్‌లో అత్యధిక రా□బడి ఉన్న వాల్తేర్ డివిజన్‌ను ఏకంగా రద్దు చేయాలని కేంద్రం భావిస్తోంది.తద్వారా భువనేశ్వర్ కేంద్రంగా ఉన్న తూర్పు కోస్తా రైల్వే జోన్ ఆర్థిక ప్రయోజనాలకు పెద్దపీట వేస్తోంది. ఒడిశాలో బీజేపీకి రాజకీయంగా ప్రయోజనం కలిగించేందుకే ఇలా వ్యవహరిస్తోంది. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఒడిశా క్యాడర్‌కు చెందిన మాజీ ఐఏఎస్ అధికారి కావడం గమనార్హం. ఆయన కూడా ఒడిశాకు అనుకూలంగా వ్యవహరిస్తూ విశాఖపట్నం రైల్వే జోన్ అంశాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని పరిశీలకులు విమర్శిస్తున్నారు.

# చిక్కుల్లో ఇంటలెజిన్స్ ఛీఫ్

**గుంటూరు** :

టెలిఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఏపీ నిఘా దళపతి పీఎస్సార్ ఆంజనేయులును చిక్కుల్లో పడేసిందా? నెల్లూరు వైసీపీ అసమ్మతి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించిన ఆధారాలను ఏపీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్సార్ ఆంజనేయులే తనకు అందించారంటూ మీడియా ఎదుట చెప్పంతో ఆయన చిక్కుల్లోపడేసిందనే పరిశీలకుల చెబుతున్నారు. కోటం రెడ్డి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఏపీలో సంచలనం సృష్టిస్తోంది. తన ఫోట్ ట్యాప్ అయ్యిందనీ, ఇందుకు సంబంధించిన ఆధారాలు బయటపెడతానన్న కోటం రెడ్డి అన్నంత పనీ చేశారు. మీడియా సమావేశంలో తన ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించిన ఆధారాలను వెల్లడించారు. దీంతో వైసీపీలో ప్రకంపనలు మొదలయ్యాయి. సరిగ్గా అదే సమయంలో మంత్రి అమర్నాథ్ కోటం రెడ్డి చూపిన ఆధారాలు ట్యాపింగ్ కాదని, రికార్డింగ్ అని వ్యాఖ్యానించారు.దీంతో కోటం రెడ్డి ఫోన్ ట్యాపింగ్ వాస్తవమేనని మంత్రి అంగీకరించినట్లైంది. దీంతో అధికార పార్టీ ఎమ్మెల్యేలలోఆందోళన పెరిగింది. ఇప్పటికే చాలా మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలలో తమ ఫోన్ లు ట్యాప్ అవుతున్నాయన్న అనుమానాలు



ఉన్నాయి. ఆ విషయాన్ని కోటం రెడ్డి తన ప్రెస్ మీట్ లో చెప్పారు. తాను తన ఫోన్ ట్యాపింగ్ గురించి ఆరోపణలు చేయగానే పలువురు ఎమ్మెల్యేలు తమ ఫోన్లు కూడా ట్యాప్ అవుతున్నాయని తనకు చెప్పారని ఆయన అన్నారు.ఇప్పుడు స్వయంగా మంత్రి రికార్డింగ్ వ్యవహారంతో అధికార పార్టీ తన సొంత ఎమ్మెల్యేలపైనే నిఘా పెట్టిందన్న విషయం తేటతెల్లమైపోయింది. ఒక ఎమ్మెల్యేకు స్వయంగా నిఘా విభాగం అధిపతే ఆయన ఫోన్ కాల్ రికార్డు పంపించారంటే.. అధికార పార్టీలోని ఎమ్మెల్యేల ఫోన్లన్నీ నిఘా నీడలోనే ఉన్నాయని భావించాల్సి ఉంటుంది. అదంతా పక్కన పెడితే.. కోటంరెడ్డి ఫోన్ ట్యాపింగ్ ఆధారాలంటూ బయటపెట్టిన వివరాలు ఏపీ ఇంటెలిజెన్స చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులును చిక్కుల్లో పడేసిందన్నఅభిప్రాయం వ్యక్తమౌతోంది.

# ప్రకాశంలో ఆరెండూ టెన్షన్...

**ఒంగోలు :**

అద్దంకి, చీరాల నియోజకవర్గాలు ఈసారి టీడీపీ, వైసీపీకి ప్రతిష్టాత్మకమే. చీరాలలో మరోసారి గెలవాలన్నది టీడీపీ యత్నం. ఈసారి ఎలాగైనా విజయం సాధించాలన్నది వైసీపీ పట్టుదలగా ఉంది. అద్దంకిలోనూ అదే పరిస్థితి. అక్కడ తమ పార్టీ జెండా ఎగరేయాలని వైసీపీ భావిస్తుంది. అదే సమయంలో టీడీపీ పట్టు కోల్పోకూడదని ఆశిస్తుంది. అందుకే ప్రకాశం జిల్లాలో ఈ రెండు నియోజకవర్గాలు హాట్ సీట్లుగా మారిపోయాయి. ఇప్పుడు రెండు నియోజకవర్గాలు కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో చేరిపోయాయి. ఈ జిల్లాలో వైసీపీ మరింత బలపడాల్సిన అవసరం ఉంది.. కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో టీడీపీ బలంగా ఉన్నట్లు కన్పిస్తుంది. ఈ జిల్లా పరిధిలోని అద్దంకి, పర్చూరు, రేపల్లె, చీరాలలో గత ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. వేమూరు, బాపట్ల లో మాత్రమే వైసీపీ గెలిచింది. అందుకే సమీకరణాలన మార్చాలని నిర్ణయించింది. చీరాల నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో టీడీపీ నుంచి విజయం సాధించిన కరణం బలరాం తర్వాత వైసీపీ మద్దతుదారుగా మారిపోయారు. ఈసారి చీరాల టిక్కెట్ కరణంకు డౌటే. తిరిగి వైసీపీ ఆమంచి కృష్ణమోహన్ కే కేటాయించే అవకాశాలు చాలా వరకూ ఉన్నాయి. అందుకే చీరాలలో ఇద్దరికి సయోధ్య కుదిర్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రెండు వర్గాలు ఒకటయితే గెలుపు సునాయాసమని భావిస్తున్నారు. ఇక అద్దంకి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను ఓడించడం అంత సులువు కాదు. ఆయన వరస గెలుపులతో జోరు మీదున్నారు. ఈసారి కూడా గెలుపు తనదేనన్న ధీమాతో ఉన్నారు. ఇక్కడి నుంచి ఈసారి వైసీపీ కరణం వెంకటేష్ ను పోటీ చేయించాలని భావిస్తుంది. కరణం కుటుంబానికి అద్దంకి నియోజకవర్గంలో పట్టు ఉండటంతో ఈసారి కరణం వెంకటేష్ కు అద్దంకి సీటు దాదాపుగా వైసీపీ ఖరారు చేసినట్లే అని చెబుతున్నారు. ఇప్పటి నుంచే... అయితే అక్కడ కమ్మ సామాజికవర్గం ఓటర్లు ఎక్కువగా ఉండటం, గొట్టిపాటి రవికుమార్ స్ట్రాంగా ఉండటంతో కరణం బలరాం ఇటీవల సైలెంట్ అయ్యారని చెబుతున్నారు. తాను వైసీపీలో చేరడంతో సొంత సామాజికవర్గం ఓట్లకు గండిపడకుండా ఆయన ఇప్పటి నుంచి చర్యలు ప్రారంభించారు. ఇక చీరాలలో టీడీపీ కొత్తవారికి అవకాశమివ్వనుందన్న టాక్ వినపడుతుంది. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన చిరంజీవి పేరు వినపడుతుంది. మొత్తం మీద వైసీపీ, టీడీపీ లు రెండు నియోజకవర్గాలపై గట్టిగానే కన్నేశాయి.

# ఆదానీని ఇబ్బంది పెట్టిన అంబులెన్స్ డ్రైవర్

**ముంబై:**

హిండెన్ బర్గ్ రీసెర్చ్ రిపోర్ట్ తో గౌతమ్ అదానీ ఆస్తుల పతనం కొనసాగుతూనే ఉంది. మూడేళ్లలో తొలిసారిగా అదానీ వరల్డ్ టాప్ 10 బిలీయనర్ల ర్యాంకుల జాబితా నుంచి కిందకి జారిపోయారు. వరసగా ఏడు ట్రేడింగ్ సెషన్ల నుంచి భారీగా అదానీ స్టాక్స్ పతనం కావడం దీనికి ప్రధాన కారణం. ప్రస్తుతం ఆయన 61.3 బిలియన్ డాలర్లతో 21వ స్థానానికి పడిపోయారు. వారం రోజుల క్రితం ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్న అదానీ ఇప్పుడు 21వ స్థానానికి జారిపోవటం ఆయన సామ్రాజ్యం పతనాన్ని సూచి స్తోంది. మొత్తంగా వారం రోజుల్లో అదానీ ఆస్తుల్లో 10లక్షల కోట్ల సంపద కరిగి పోయింది. ఈ స్థాయిలో అదానీని ఇబ్బంది పెట్టింది ఒకేఒక్క రిపోర్ట్ హిండన్ బర్గ్ రీసెర్చ్ రిపోర్ట్. న్యూయార్క్ బేస్ గా పనిచేసే సంస్థను నడిపిస్తోంది ఎవరు. ఎందుకు అతను అదానీని టార్గెట్ చేశారు. ఆ వివరాలిలా ఉన్నాయి.నేట్ ఆండర్సన్. హిండెన్ బర్గ్ రీసెర్చ్ కి ఇతడే ఫౌండర్ అని చెబుతారు. కానీ బయటి ప్రపంచానికి ఆండర్సన్ కనిపించేది చాలా తక్కువ. యూనివర్సిటీ ఆఫ్ కనెక్టికట్ నుంచి ఇంటర్నేషనల్ బిజినెస్ లో డిగ్రీ చేసిన ఆండర్సన్...ఎప్పుడూ అంతుచిక్కని, చిక్కుముళ్ల లాంటి ప్రశ్నలపైనే తన ఆలోచనలు సాగించేవాడని బ్లూమ్ బర్గ్ రిపోర్ట్ చేసింది.వాల్ స్ట్రీట్ జర్నల్ వాళ్ల బ్యాడ్ బెట్స్ పోడ్ కాస్ట్ లో ఓ సారి చిన్నతనంలో తను ఆర్థడాక్స్ జ్యూస్ తో బుక్ ఆఫ్ జెనిసిస్... మోడ్రన్ థియరీ ఆఫ్ ఎవల్యూషన్ పై మీద డిబేట్స్ చేసి ఓడిపోయానని షేర్ చేసుకున్నాడు ఆండర్సన్. అయితే 2004-05 మధ్య ఏడాది కాలం ఇజ్రాయెల్ లో అంబులెన్స్ డ్రైవర్ కూడా నేట్ అండర్సన్ పనిచేశారని చెప్తారు. ఆ తర్వాత అనేక పెట్టుబడుల సంస్థల్లో పనిచేసిన ఆండర్స్...చివరగా క్లారిటీ స్ప్రింగ్ పేరుతో తనే ఓ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీని ప్రారంభించాడు. ఆ తర్వాత చాలా సంవత్సరాలకు అంటే 2018 చివర్లో ఈ హిండన్ బర్గ్ రీసెర్చ్ ను ప్రారంభించాడు నేట్ ఆండర్సన్.హిండెన్ బర్గ్ రీసెర్చ్ ను ఫైనాన్షియల్ రీసెర్చ్ ఫోరెన్సిక్ గా చెప్పుకుంటాడు ఆండర్సన్. ఈక్విటీ, క్రెడిట్, డెరివేటివ్స్ అనాలసిస్ చేస్తూ ఉంటారు వీళ్లు. ఎంప్లాయిస్ కూడా ఐదుగురి కంటే ఎక్కువ ఉండరని చెబుతారు. వేర్వేరు దేశాల్లో తమకున్న సోర్సుల ద్వారా పెద్దమొత్తంలో అక్రమ వ్యాపారాలు చేస్తున్న ప్రజలను మోసగి స్తున్న కంపెనీల కూపీలు లాగి వారి షేర్లను దారుణంగా దెబ్బతీశారు. ఎంత దారుణంగా అంటే అదానీ కంటే ముందు 2020లో హిండన్ బర్గ్ నికోలా అనే ఎలక్ట్రిక్ వెహికల్ తయారీ కంపెనీ మీద ఇలానే రీసెర్చ్ రిపోర్ట్ ఇచ్చింది. ఫలితంగా ఆ కంపెనీ షేర్లు కుప్పకూలటంతో పాటు ఆ కంపెనీ వ్యవస్థాపకుడు ట్రెవర్ మిల్టన్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. అంతటి శక్తిమం తుడైన, పక్కా ప్రణాళికలను పాటించే వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నాడు నేట్ ఆండర్సన్. ఐదేళ్లు మాత్రమే పూర్తి చేసుకున్న తన కంపెనీతో ఇప్పటికే 16 దిగ్గజ కంపెనీలను దివాలా తీయించారు. ఇప్పుడు అతని దృష్టి అదానీ కంపెనీల పైన పడింది. ఇప్పటికే 10లక్షల కోట్ల రూపాయలు నష్టపోయిన అదానీ తిరిగి కోలుకుంటారో లేదా అండర్సన్ దెబ్బకు కుదేలైన 17వ కంపెనీగా మారుతారో చూడాలి.

## నారా లోకేష్ సహా టీడీపీ నేతలపై అక్రమ కేసులు జగన్ కుట్రలో భాగమే

**చిత్తూరు**

టీడీపీ నేత నారా లోకేష్, ఇతర పార్టీ నేతలసౌ కేసులునమోదు చేయడం కుట్రలో భాగమేనని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు. దండుపాణ్యం బ్యాచ్ తాటాకు చప్పుళ్లు మా నేతల్లో ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీయలేవు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహా ఆరుగురు టీడీపీ నేతలపై పోలీసులు అక్రమ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

ఇదో పిరికిపందచర్య. నారా లోకేష్ అడుగు బయటపెట్టినా, మైక్ పట్టుకున్నా, బహిరంగ సభ పెట్టినా వైసీపీ నేతల్లో వణుకు పుడుతోంది. జగన్ అరాచక పాలన, వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను యువగళం పాదయాత్ర ద్వారా క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంతో ఇలాంటి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ప్రజాస్వామ్యానికి సమాధి కడుతున్నారు. జగన్ పాలనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, విమర్శించడం నేరంగా మారింది. పాలన చేతకాక ప్రత్యర్థులపై అక్రమ కేసులు పెట్టి డైవర్షన్ రాజకీయం చేయడం సిగ్గుచేటు. ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని ప్రతి పక్షాలను అణచి వేస్తున్నారు. నాలుక గీసుకోవడానికి కూడా పనికిరాని జీవో-01ను అడ్డుపెట్టుకుని కొంతమంది పోలీసులు జగన్ కి పాలేరుల్లా వ్యవహరిస్తున్నారు. పలమనేరులో బహిరంగ సభకు వేలాదిగా జనం పోటెత్తడం చూసి జగన్ కు గుండెపోటు వచ్చినంత పని అయ్యింది. వెంటనే డిఎస్పీతో ప్రచార రథాన్ని సీజ్ చేయాలని ఆదేశించారు. జగన్ తాటాకు చప్పుళ్లకు భయపడం. ఇటువంటి తాల తోకా లేని కేసులు మా నేతల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీయలేవు. యువగళం పాదయాత్ర ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మా పోరాటం ఆగదని అయన అన్నారు.

# అనర్హులకు డబుల్ బెడ్రూములిచ్చారు

**బాధితుల అందోళన**

గజ్వేల్

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్లో అనర్హులకు డబుల్ బెడ్రూంలను కేటాయించారంటూ మన్సిపాల్ కార్యాలయాన్ని ముట్టడించి బాధితులు ఆందోళన చేపట్టారు. పేదలకు కాకుండా ఉన్నవారికే ఇచ్చారంటూ బాధి తులు లబోదిబోమంటున్నారు.

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పేదల సంక్షేమార్థం 11వందల డబుల్ బెడ్రూంలను ప్రభుత్వం నిర్మించింది.ఇక పేదలమైన మాకే కేటాయిస్తారనే గంపెడు ఆశతో గూడులేని వారు ఎదిరిచూడసాగారు. నిన్న డబుల్ బెడ్రూంలకు సంబంధించిన జాబితాను అధికారులు ప్రకటించారు. దీంతో గంపెడు ఆశతో ఉన్న పేదలకు నిరాశే మిగిలింది. సంవత్సరాలుగా కటిక పేదరికంలో ఉంటున్న తమకు కాకుండా అనర్హులకు కేటాయించారంటూ బాధితులు లబోదిబోమంటూ మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి,అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. బాధితులు మాట్లాడుతూ ఏళ్లుగా డబుల్ బెడ్రూంలా కోసం ఎదిరిచూస్తున్నామని,మా కుటుంబాలను రోడ్డుపాలు చేయవద్దంటు వేడుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ విషయమై అర్హులకు న్యాయం చేయాలని కోరారు. ధర్నా విషయం తెలుసుకున్న గజ్వేల్ మాజీ శాసనసభ్యుడు నర్సారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితులకు అండగా నిలిచి అర్హులకు న్యాయం చేయాలంటూ ధర్నాలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ దేశాన్ని ఏలతానని చెప్పడం కాదు ముఖ్యమంత్రి కేసీఆర్ నీకు ఓటువేసిన గజ్వేల్ నీ నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయి కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా నేను ధర్నాల కోసం రోడ్డు మీద కనబడనని ఎద్దేవాచేశార .పంజాబ్ వాళ్ల కష్టాలు తప్పా నీ నియోజకవర్గంలోని ప్రజల గోసాలు పట్టవా అని ప్రశ్నించారు. అధికారుల అసమర్థతో నేడు వందలాది మంది పేదలు రోడ్లపైకి వచ్చి ధర్నా చేసే పరిస్థితి నెలకొందని నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకు న్యాయం చేసి, డబుల్ బెడ్రూంలను కేటాయించాలని ఆయన కోరారు.

# కృష్ణా ట్రిబ్యునల్ పై రాని క్లారిటీ

**కర్నూలు :**



కొత్త కృష్ణా ట్రిబ్యునల్ ఏర్పాటుపై సందిగ్ధత నెలకొంది. ట్రిబ్యునల్ ఏర్పాటుపై అటార్నీ జనరల్ వెంకటరమణి తన అభిప్రాయం తెలియజేయడానికి నిరాకరించారు. కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుపై ఇప్పటికే కేంద్రం ఏజీ అభిప్రాయాన్ని కోరింది. అటార్నీ జనరల్ గా వెంకటరమణి బాధ్యతలు చేపట్టకముందు ఏపీ ప్రభుత్వం తరఫున కొన్ని కేసుల్లో సీనియర్ న్యాయవాదిగా హాజరైనందున తన అభిప్రాయాన్ని చెప్పలేనన్నారు. దీంతో కొత్త కృష్ణా ట్రిబ్యునల్ ఏర్పాటు అంశాన్ని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు కేంద్రం పంపింది.తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీకి కొత్త ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ డిమాండ్ చేస్తుంది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును నోటిఫై చేయాలని సుప్రీంకోర్టులో తెలంగాణ పిటిషన్ వేసింది. తెలంగాణ పిటిషన్‌ను సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ వెనక్కి తీసుకుంటే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రం ఇప్పటికే చాలాసార్లు వెల్లడించింది. కేంద్రం హామీతో తెలంగాణ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకుంది. అయితే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని కేంద్ర న్యాయశాఖ తన అభిప్రాయాన్ని తెలిపింది. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌తోనే కృష్ణా జలాల పంపిణీపై విచారిస్తే సరిపోతుందని స్పష్టం చేసింది. దీనిపై అటార్నీ జనరల్ అభిప్రాయంతో ముందుకెళ్లాలని కేంద్రం భావించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ ఏజీ నిర్ణయాన్ని కోరింది. అయితే ఏజీ తన నిర్ణయాన్ని తెలిపేందుకు నిరాకరించారు. గతంలో ఏపీ తరఫున వాదనలు వినిపించడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో కేంద్రం సొలిసిటర్ జనరల్ ను కొత్త ట్రిబ్యునల్ పై నిర్ణయం చెప్పాలని కోరింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్ట్ విస్తరణ పనులను ఏపీ ప్రభుత్వం తక్షణమే ఆపాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తుంది. ఈ మేరకు గురువారం కేఆర్ఎంబీ ఛైర్మన్‌కు తెలంగాణ ఈఎన్సీ లేఖ రాశారు. జీఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ విస్తరణ, వేమికొండ, సర్వరాయ సాగర్ రిజర్వాయర్ల విస్తరణకు ఏపీ ప్రభుత్వం టెండర్లు పిలిచిందని లేఖలో తెలిపింది. ఈ ప్రాజెక్టులతో కృష్ణా జలాలను శ్రీశైలం నుంచి తరలిస్తున్నారని ఆరోపించింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కెపాసిటీని ఏపీ ఇప్పటికే 44 వేల క్యూసెక్కులకు పెంచిందని తెలిపింది. మళ్లీ ఇప్పుడు దానికి 88 వేల క్యూసెక్కులకు పెంచే ప్రయత్నాల్లో ఉందని లేఖలో స్పష్టం చేసింది. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి గాలేరు, నగరికి 22 వేల క్యూసెక్కులు అదనంగా కృష్ణా జలాలు తరలించేందుకు కొత్త రెగ్యులేటర్ నిర్మాణానికి ఏపీ ప్రయత్నాలు చేస్తుందని లేఖలో వివరించింది. బచావత్ ట్రిబ్యునల్ (కేడబ్ల్యూడీటీ 1), విభజన చట్టాన్ని అతిక్రమించి ఏపీ అక్రమ ప్రాజెక్టులు నిర్మిస్తుందని , వాటిని వెంటనే నిలిపి వేయించాలని తెలంగాణ డిమాండ్ చేసింది. పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల విస్తరణ పనులు చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం వెల్లడించినట్లు కేంద్రం లోక్‌సభలో స్పష్టం చేసింది. తెలంగాణ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు గురువారం రాత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల డిశ్చార్జ్ కెపాసిటీ ఇప్పటి వరకు 44 వేల క్యూసెక్కులుగా ఉందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం అనేక ప్రాజెక్టుల విస్తరణ పనులు చేస్తున్నా, పార్లమెంట్‌కు నిజాలు చెప్పడం లేదని తెలంగాణ జలవనరుల శాఖ ఇంజనీర్లు ఆరోపిస్తున్నారు.

# హైదరాబాదీలకు బడ్జెట్ వరాలు..?

**హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీన శాసనసభలో బడ్జెట్ ను ప్రవేశ పెట్టనుంది. ఈ ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్. ఎన్నికలకు వెళ్లాల్సిన తరుణంలో ప్రభుత్వం ప్రవేశ పెట్టే బడ్జెట్ పై ఎన్నో ఆశలున్నాయి. పేద, మధ్యతరగతి వర్గాలకు మాత్రమే కాకుండా మరికొన్ని వర్గాలకు కూడా బడ్జెట్ లో వరాల జల్లు కురిసే అవకాశముందని తెలిసింది. హైదరాబాద్ లాంటి నగరంలో అనేక మంది ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి స్థిరపడిపోయారు. ఇక్కడ ట్రాఫిక్ సమస్య కూడా ఎక్కువగా ఉంది. ఇప్పటకే హైదరాబాద్ లో ఫ్లైఓవర్ల నిర్మాణాలు ఊపందుకున్నాయి.దీంతో పాటు అవుటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్ కు మరింత అనుకూలంగా మారింది. ఈ నేపథ్యంలో నగరాభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ఈ బడ్జెట్ లో నిర్ణయం తీసుకుంటారని చెబుతున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ఆనాడు అనేక హామీలను ఇచ్చింది. నగరం వేగంగా అభివృద్ధి చెందుతుండటంతో శివారు ప్రాంతాల అభివృద్ధికి కూడా సమగ్ర ప్రణాళికతో పాటు నిధులను కూడా కేటాయించే అవకాశాలున్నాయి. నగరంలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో పాగా వేయాలంటే నగర వాసులను ఆకట్టుకోవాల్సి ఉంటుంది ఇప్పటికే మెట్రో రైలు రెండో దశకు ఇటీవల కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం అన్ని ప్రాంతాలకు తాగునీటి సరఫరా అందుతున్నప్పటికీ, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. వర్షం కురిస్తే నదులను తలపిస్తున్నాయి. దీనిపై ఇప్పటికే అధ్యయనం చేయడానికి ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదిక కూడా ఇచ్చినట్లు తెలిసింది. దీంతో హైదరాబాద్ వాసులకు లబ్ది చేకూర్చేలా బడ్జెట్ ప్రతిపాదనలు భారీగానే ఉండనున్నాయన్న అంచనాలు వినిపిస్తున్నాయి. భాగ్య నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక నిధులను కేటాయించనున్నారు ఇక హైదరాబాద్ తో పాటు శివారు మున్సిపాలిటీల అభివృద్ధి పైన కూడా ప్రభుత్వం దృష్టి పెట్టనుంది. ఈ మున్సిపాలిటీలను అభివృద్ధి చేయడం ద్వారా కొంత మధ్యతరగతి ప్రజల ఓట్లను రాబట్టుకోవచ్చని ప్రభుత్వ యోచన. దీంతో పాటు హైదరాబాద్ నగరంలోని మురికివాడల అభివృద్ధి, డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలపై కూడా బడ్జెట్ లో ప్రత్యేకంగా ప్రతిపాదనలు ఉంటాయని చెబుతున్నారు. ఎన్నికల్లో జంట నగరాల్లోని అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే విధంగా బడ్జెట్ కు రూపకల్పన చేయనున్నారు. రేషన్ కార్డులు, పింఛన్ల సంఖ్య కూడా హైదారాబాద్ లో పెంచేలా చర్యలు తీసుకోనున్నారని ప్రభుత్వ వర్గాల ద్వారా అందుతున్న సమాచారన్ని బట్టి తెలుస్తోంది. మొత్తం మీద జంట నగరవాసులకు ఈ బడ్జెట్ లో భారీగానే కేటాయింపులుంటాయంటున్నారు.

# బీజేపీ శాసనసభా పక్షనేతగా ఈటల

**హైదరాబాద్ :**



తెలంగాణ శాసనసభలో బీజేపీ ఫ్లోర్ లీడర్, గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్‌ను ఆ పార్టీ సస్పెండ్ చేసింది. పార్టీ వివరణ ఇవ్వాలని నోటీసులు ఇస్తే? వాటికి రిప్లై కూడా ఇచ్చారు. అయితే ఈ విషయంలో ఇప్పటివరకు బీజేపీ జాతీయ నాయకత్వం స్పందించలేదు. సస్పెన్షన్ ఎత్తేస్తారని ప్రచారం కూడా జరిగింది. కానీ అది కూడా జరగలేదు. ప్రస్తుతం రాష్ట్ర శాసనసభలో బీజేపీకి పార్టీ ఫ్లోర్ లీడర్ లేకుండా అయ్యారు. రాజాసింగ్ సస్పెన్షన్ వ్యవహారం ఇంకా పార్టీ కోర్టులోనే ఉంది. ఈ నేపథ్యంలో మిగిలిన ఇద్దరు ఎమ్మెల్యేలలో ఎవరికీ ఆ బాధ్యతలు అప్పగించలేదు. దీంతో ఆ పార్టీ శాసనసభాపక్ష నేత లేకుండానే? సమావేశాలకు హాజరు కానుంది. ఫ్లోర్ లీడర్‌గా ఉన్న రాజాసింగ్? పార్టీకి సంబంధం లేని వ్యక్తిగా సభకు హాజరు కానున్నారు. దీంతో సభలో ముగ్గురు ఒకే దగ్గర కూర్చుంటారా? లేక వేర్వేరు గా కూర్చుంటారా? అనే చర్చ జరుగుతోంది. రాజా సింగ్ సభలో ఎలా వ్యహరిస్తారు అనేది కూడా ఆసక్తికరంగా మారింది.రాజా సింగ్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేశాక? ఆయన మీద పెట్టిన పీడీ యాక్ట్ ఎత్తేశాక? మొదటిసారిగా శాసనసభలో అడుగు పెడుతున్నారు. ఈ క్రమంలో అధికార పక్షం నుండి ఎలాంటి కామెంట్స్ వస్తాయోనని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పార్టీ లో కూడా రాజా సింగ్ సస్పెన్షన్ వ్యవహారం తేల్చకపోవడం హాట్‌టాపిక్‌గా మారింది. ఇక ఈటల రాజేందర్ బీజేపీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత.. అసెంబ్లీ సమావేశాల్లో ఆయన పెద్దగా పాల్గొన్నది లేదు. రెండు సార్లు సభ నుండి సస్పన్షన్‌కు గురయ్యారు ఈటల. తనను కావాలనే సభలో ఉండకుండా చేస్తున్నారని అధికార పార్టీపై ఆయన మండిపడ్డారు. మరి బడ్జెట్ సమావేశాలలో ఈటల రాజేందర్ విషయంలో? అధికార పక్షం వైఖరి ఎలా ఉంటుందోననే చర్చ జరుగుతోంది. ఈసారైనా సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను అసెంబ్లీలో ఉండనిస్తారా? ఒకవేళ అదే జరిగితే? బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఈటల రాజేందర్ వ్యవహరిస్తారా? లెట్స్ వెయిట్

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**రంగారెడ్డి**

దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మేఘా ఇంజనీరింగ్ కంపెనీ గౌడవెల్లి నుండి హైదరాబాద్ ఎన్టీఆర్ గార్డెన్ కు వస్తున్న డీసీఎం వాహనం అదుపుతప్పి రోడ్డు పై పల్టి కొట్టింది. ప్రయాణిస్తున్న 16 ప్రయాణికుల్లో ఇద్దరు వ్యక్తులు అక్కడిక్కడే మరణించారు. మిగిలిన వారికి గాయాలు కావడంతో దగ్గరలో ఉన్న మల్లారెడ్డి ఆసుపత్రి కి తరలించారు. ఇందులో మరో ఇద్దరి పరిస్తితి విషమంగా ఉంది.కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నారు. అతి వేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు.

## గవర్నర్ ను అవమానిస్తున్న బీజేపీ

**సూర్యాపేట**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గొల్ల బజార్ వద్ద.. పెద్దగట్టు లింగమంతుల స్వామి మకర తోరణానికి మంత్రి జగదీష్ రెడ్డి, ఎంపీ లింగయ్య యాదవ్ ప్రత్యేక పూజలు చేసారు. మంత్రి మాట్లాడుతూ గవర్నర్ తో అసెంబ్లీలో అబద్దాలు మాట్లాడించారన్న బీజేపీ నేతలపై మంత్రి జగదీష్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ నేతలు గవర్నర్ ప్రసంగాన్ని ఎందుకు వ్యతిరేకిస్తున్నారు. ఇప్పుడు గవర్నర్ తో అబద్దాలు మాట్లాడించమంటున్న బీజేపీ నేతలు.. ఇన్ని రోజులు మీరు అబద్దాలు మాట్లాడించారని మేము భావించాలా..! గవర్నర్ ప్రసంగాన్ని వ్యతిరేకించడమంటే గవర్నర్ ని అవమానించినట్టే. రాజ్యాంగ సంస్థలని, రాజ్యాంగ పదవుల్లో ఉన్న వారి గౌరవాన్ని తగ్గించే ప్రయత్నంబీజేపీ చేస్తోంది. బీజేపీ కి రాజకీయాలు , ఓట్లే తప్ప సంస్థలు, వ్యక్తులు, ప్రజల పట్ల గౌరవంలేదని స్పష్టం అవుతోంది. అసెంబ్లీలో గవర్నర్ అబద్దాలు చెప్పారన్న బీజేపీకి గవర్నరే సమాధానం చెప్తారని అన్నారు.

## షుగర్ టెస్ట్ మిషన్ లు అందించిన టిఆర్ఎస్ దళిత నాయకుడు

**కమాన్ పూర్**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో దళిత టిఆర్ఎస్ నాయకుడు కన్నూరి శ్రీశైలం స్వేరో శనివారం రెండు షుగర్ టెస్ట్ మిషన్ లను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావుకు అందించారు. స్వచ్ఛంద సేవ భాగంలో తన సొంత ఖర్చుతో రెండు మిషన్ లను అందించాడు. ఇప్పటికే జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ను ఆదర్శంగా తీసుకొని సెంటినరీ కాలనీ లయన్స్ క్లబ్ వారికి, అడవి సోమనపల్లిలో ఇటువంటి నాలుగు మిషన్ లను అందించానని ఆయన తెలిపారు. ఈ మిషన్ ను అందించిన శ్రీశైలం ను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పెండ్లి రమ్య, స్థానిక నాయకులు దాసరి మల్లి, ఆశ వర్కర్లు మేడ స్వరూప, అంగూరి విజయలక్ష్మి, పంజా శాంత, కండె సంజీవ్, గుండ రాధయ్యా, కరోబార్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం, వాహనం స్వాధీనం

**అన్నమయ్య**

కలికిరి మండలంలోని మేడి కుర్తి,కలకడ క్రాస్ దగ్గర కలికిరి ఎస్ఐ లోకేష్ రెడ్డి తమ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేపట్టారు.ద్విచక్రవాహనంపై ఇద్దరు వ్యక్తులు వేగంగా వస్తున్న క్రమంలో పోలీసులు అపగా ఆపకుండా పారిపోయారు.వెనకంటూ వచ్చిన మరో కారు వేగంతో వెళ్లగా వారిని వెంబడించడంతో వాహనాలు వదిలి పారిపోయే క్రమంలోముగ్గురు స్మగ్లర్ల ను అదుపులోకి తీసుకొని, ఎర్రచందనం, వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ లోకేష్ రెడ్డి తెలిపారు.ముగ్గురు తమిళనాడు కు చెందిన.స్మగ్లర్లు మనీ బాబు, కుల్లాన్ కుమార్, పొన్నుస్వామి గాగుర్తించారు.కేసునమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారుపారిపోయిన వారికోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## తాటాకు ఇళ్లు దగ్ధం

**పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లాకుల దిగువ సబ్ రిజిస్టర్ కార్యాలయం వెనుక ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా తాటాకు ఇల్లు తగలబడింది. సమాచారం అందగానే ఫైర్ సిబ్బంది స్పాట్ లోకి చేరుకున్నారు. భారీ మంటలో తగలబడుతున్న ఇళ్లను ఆర్పేందుకు స్థానికులను కలుపుకొని ఆర్పేందుకు ప్రయత్నించారు. ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంలు తెలియాల్సి ఉందని ఫైర్ సిబ్బంది అన్నారు.

## పగడ్బందీగా రీసర్వే పనులు

**తుగ్గలి**

మండల వ్యాప్తంగా రెవెన్యూ అధికారులు పగడ్బందీగా రిసర్వే పనులను నిర్వహిస్తున్నారు.మండల పరిధిలోని గల కోతికొండ గ్రామ సమీపంలో శనివారం రోజున ఎద్దులదొడ్డి గ్రామ వీఆర్వో కాశీ రంగస్వామి,విలేజ్ సర్వేయర్ గిరి బాబులు పొలాలలో ఈ సర్వే పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్వో కాశీ రంగస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రీసర్వే పనులను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని,రోజుకు దాదాపుగా 100 ఎకరాలకు పైగా రీసర్వే పనులను నిర్వహిస్తున్నట్లు వీఆర్వో కాశీ రంగస్వామి తెలియజేశారు

# బంట్రోతులను మించిపోతున్న అధికారులు

## టీడీపీ నేత కొల్లు రవీంద్ర

**విజయవాడ**

ఆంధ్ర అధికారులు బంట్రోతులను మించిపోతున్నారు. కోర్టులు చివాట్లు పెడుతున్న సిగ్గువిడిచి జగన్ కు ఊడిగం చేస్తున్నారని టీడీపీ నేత కొల్లు రవీంద్ర విమర్శించారు. సాక్షాత్తు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఒక మర్డర్ కేసు లో సీబీఐ విచారిస్తున్న వ్యక్తి కోసం సీబీఐ విచారణ ఆఫీస్ ముందు వెయిట్ చేసి అతన్ని పికప్ చేసుకున్నాడని ప్రజలు వుమ్మివేస్తున్నరు. అసలు ఈ రాష్ట్టాన్ని ఎం చేద్దామని అనుకుంటున్నారు అర్థం కావడం లేదు. బంట్రోతులను మించి పోయి ఐఏఎస్ లు ఊడిగం చేస్తున్నారు.. తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. వివేకా హత్య కేసు విషయంలో తాడేపల్లి కొంపలో సీబీఐ టెన్షన్ మొదలైంది. నిన్న జగన్, భారతిల సహాయకులు కృష్ణమోహన్ రెడ్డి, నవీన్లను ప్రశ్నించిన సీబీఐ – సీబీఐ తరువాతి టార్గెట్ ఎవరన్నదానిపై తాడేపల్లి లో ఆందోళన మొదలైందని అన్నారు. సీబీఐ విసయాన్ని పక్కదారి పట్టించేందుకు యువనేత నారా లోకేష్ పాదయాత్ర ప్రచార వాహనాలను సీజ్ చేయటం. ఏ రాజ్యాంగం, ఏ చట్టం ప్రకారం పోలీసులు సీజ్ చేసారో సమాధానం చెప్పాలి. అధికార మదంతో వాహనాలను మాత్రమే సీజ్ చేయించగలవు జగన్ రెడ్డి.. యువగళమై లోకేష్ రి వెంట వచ్చే అశేష జనవాహినిని మాత్రం ఆపలేవు. యువగళం పాదయాత్రపై వైసీపీ ప్రభుత్వం కుట్రల జోరు పెంచుతోంది. పోలీసులను ఉపయోగించుకుని నారా లోకేష్ గారిని ప్రజలతో మాట్లాడ నీయకుండా చేస్తోంది. పాదయాత్ర బంగారుపాళ్యం చేరుకోగా నారా లోకేష్ ని ప్రచార వాహనం పై నుంచి ప్రసంగించకుండా పోలీసులు అడ్డుకున్నారు దీన్ని ఇంతటి వదలం. ఫోన్ ట్యాపింగ్ చేయడం అంటే నమ్మకం లేకపోవడం. నమ్మకం లేకపోవడానికి కారణం భయం. ఈ తాడేపల్లి పిల్లికి సొంత పార్టీ ఎమ్మెల్యేలు అన్నా భయమే. సొంత చెల్లెలు, తల్లి అన్నా భయమే. ప్రజల్లోకి వెళ్లాలన్నా భయమే. ఇలాంటి మానసిక సమస్య ఉన్న వ్యక్తి నీ ప్రజలు తరిమి తరిమి కొట్టాలని అన్నారు.

# సమాజ సేవతో దేశ ప్రగతి

**విశాఖ పట్నం**

సామాజిక భాద్యతతో ప్రతీ ఒక్కరు సేవా కార్యక్రమాలు కొనసాగించాలని, ఇతరు లకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. న్యూ హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాక్ డేల్ హోటల్ లో శనివారం వారియర్ అఫ్ ది ఇయర్ అవార్డ్స్ లను ప్రధానం చేసారు.ఈ సందర్భ ంగా అయన మాట్లాడుతూవివిధ రంగాలలో ప్రతిభ కనభరిచిన వారికి ఈ విధంగా సత్కరించడం అభినందనీయం అన్నారు.డబ్బు అందరూ సంపాదిస్తారు కానీ ఆ డబ్బును సమాజానికి ఉపయోగపడే వారికి ఖర్చు చేస్తుంటారు. అలాంటి వారు ఎటువంటి స్వార్థం లేకుండా పని చేస్తారు.న్యూ హోప్ ఫౌండషన్ వ్యవస్థాపకులు మల్లీశ్వరి అందులో ఒకరు. ఆమె చేసే ప్రతీ పని స్ఫూర్తిదాయకంగా ఉంటుందని అన్నారు. వైజాగ్ జర్నలిస్ట్ లు ఫోరమ్ అధ్యక్షుడు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ సామాజిక సేవా రంగంలో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డులు ఇవ్వడం అభినందనీ యమన్నారు. వివిధ రంగాలలో తమ ప్రతిభను కనబరిచి ఇతరులకు స్ఫూర్తిగా నిలిచిన వారిని గుర్తించి ఈ అవార్డులు అందజేసిన నిర్వాహకులను అభినందిం చారు. ప్రతీ ఒక్కరూ ఏదో ఒక దశలో తోటి వారికి తగిన సహాయం అందించాలని శ్రీను బాబు పిలుపు నిచ్చారు. భవిష్యత్తులో ఈ ఫౌండేషన్ మరెన్నో మంచి కార్యక్రమాలను చేపట్టాలని అభిలాషిం చారు. న్యూ హోప్ ఫౌండేషన్ వ్యవస్థా పకులు మల్లీశ్వరి మాట్లా డుతూ తమ ఫౌండేషన్ ప్రారంభించినప్పటి నుంచి నేటి వరకు నిర్వి రామంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. తాము చేస్తున్న మంచి కార్యక్రమాలకు ప్రజల నుంచి కూడా అనుహ్య స్పందన వస్తుందన్నారు. సేవే ధ్యేయంగా తమ ఫౌండేషన్ పనిచేస్తుందని చెప్పారు. పిలిచిన వెంటనే ఈ కార్యక్రమానికి హాజరైన అతిధులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. జీవీఎంసీ సిబ్బందికి, జర్నలిజం లో పనిచేస్తున్న ప్రముఖులకు, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల తో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖు లకు అతిధుల చేతుల మీదుగా ఈ అవార్డులను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట శ్రీనివాస్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్జికే లాయర్ షోకాజ్ నోటీసు

**హైకోర్టులో అసాధారణ సంఘటన**

**న్యాయవాదిపై కోర్టు ధిక్కరణ చర్యలు**

**క్షమాపణ చెప్పకపోతే జైలుకు**

**పంపిస్తామని ధర్మాసనం హెచ్చరిక**

**హైదరాబాద్**

తన వాదనను సరిగ్గా వినడం లేదని ఆరోపణ చేస్తూ ఓ న్యాయవాది.. సాక్షాత్తూ జడ్జీకే షోకాజ్ నోటీసు ఇచ్చిన అసాధారణ సంఘటన శుక్రవారం హైకోర్టులో చోటు చేసుకుంది. దీనిపై స్పందించిన హైకోర్టు బాధ్యుడైన న్యాయవాది బి. బాలముకుంద్ రావుపై క్రిమినల్ కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేయించింది. భేషరతుగా క్షమాపణలు చెబుతూ అఫిడవిట్ దాఖలు చేయకపోతే న్యాయవాద వృత్తి నుంచి డిబార్ చేయడంతోపాటు జైలుకు పంపిస్తామని తీవ్ర హెచ్చరికలు జారీచేసింది. ఓ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ పి. మాధవీదేవి కోర్టులో బాలముకుంద్ రావు జడ్జిపైన, తోటి న్యాయవాదులపైన ఆగ్రహంగా అరిచారు. తాను చేసిన ఆరోపణలపై ఏడు రోజుల్లో వివరణ ఇవ్వకపోతే తదుపరి చర్యలు తీసుకుంటానని పేర్కొంటూ న్యాయమూర్తికి లిఖితపూర్వక నోటీసు ఇచ్చారు. న్యాయవాది చర్యను తీవ్రంగా పరిగణించిన చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎన్. తుకారాంజీల ధర్మాసనం అతడిపై క్రిమినల్ కంటెంప్ట్ ప్రొసీడింగ్స్ చేపట్టింది. అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ వాదనలు వినిపిస్తూ ఆ న్యాయవాది ఇప్పటికీ తప్పుచేసినట్లు అంగీకరించడంలేదని తెలిపారు తాను తప్పుచేయలేదనే ధోరణిలో వితండ వాదన చేస్తున్నారని చెప్పారు. గతంలోనూ ఇలాంటి ప్రవర్తనతో కోర్టు ధిక్కరణ కేసులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్ స్పందిస్తూ తాను ఎనిమిది హైకోర్టుల్లో పనిచేశానని, ఇలా జడ్జికి నోటీసు ఇవ్వడం ఎక్కడా చూడలేదని పేర్కొన్నారు. దాదాపు 40 ఏళ్ల ప్రాక్టీస్ ఉందని చెబుతున్న ఆయన ఈ వయస్సులో ఇలా ప్రవర్తించడం గర్హనీయ మని తెలిపారు. అదుపు లేకుండా, ఓ రౌడీ తరహాలో ప్రవర్తించడాన్ని ఎట్టిపరిస్థితుల్లో సహించబోమని చెప్పారు. న్యాయవాదిపై ఆధారపడిన కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకుని చివరి అవకాశం ఇస్తున్నామని తెలిపారు. ఇంటికి వెళ్లి తన ప్రవర్తనపై సమీక్షించుకోవాలని.. తన తప్పును తెలుసుకోవాలని సూచించారు. ఏడు రోజుల్లో భేషరతుగా క్షమాపణలు తెలియ జేస్తూ అఫిడవిట్ దాఖలు చేయడంతో పాటు న్యాయమూర్తికి ఇచ్చిన నోటీసు ఉపసంహరించుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ధర్మాసనం హెచ్చరిం చింది. తదుపరి విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది.

# జీవో నెం. 58,59,76 ల ఉత్తర్వుల క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం

**హైదరాబాద్ :**

రాష్ట్రంలో పేదల ప్రయోజనార్థం ప్రభుత్వం ప్రకటించిన జీవో నెం. 58,59,76 ల ఉత్తర్వుల మేరకు క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేసి లబ్దిదారులకు పట్టాల పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. రెవెన్యూ సంబంధిత అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నేడు పలు జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరేన్స్ ద్వారా సమీక్షించారు. బి ఆర్ కె ఆర్ భవన్ నుండి శనివారం నాడు నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంచిర్యాల, సిద్దిపేట, నల్లగొండ, ఖమ్మం, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లతో సమీక్ష చేసారు. ఈ సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ, ప్రధానంగా జీవో నెం. 58,59,76 అంశాలపై త్వరితగతిన



చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ విషయంలో పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రెవెన్యూ అధికారులు కృషిచేయాలని స్పష్టం చేశారు. ఫిబ్రవరి నెలాఖరు నాటికి ఈ జివోలకు సంబంధించిన అంశాలను పూర్తి చేయాలని సి.ఎస్ పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, సిసిఎల్ఏ ప్రత్యేక అధికారి సత్యశారద, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కుళ్లిన గుడ్లు



**నూజివీడు**

ఓ జిల్లా పరిషత్ పాఠశాలలో పిల్లలకు మురిగిపోతున్న గుడ్లు ఇచ్చి పిల్లల జీవితాలతో ఉపాధ్యాయులు ఆడుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే ఏలూరు జిల్లా నూజివీడు మండలం అన్నవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఇచ్చిన గుడ్లు మురిగిపోతున్నాయని, మధ్యాహ్న భోజనం బాగోట్లేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు ..గతంలో పాఠశాలకు పిల్లలు క్యారేజీలు తీసుకెళ్తే ఎందుకు తెస్తున్నారంటూ టీచర్లు ప్రశ్నించేవారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకంలో గుడ్లు పంపిణీపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, అప్పుడప్పుడు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తే తమ పిల్లలకు చక్కటి భోజనం అందుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. పిల్లలకు మంచి గుడ్లు కూడా పంపిణీ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు. పాఠశాల లోని ఒక విద్యార్థి వాళ్ల తాత మాట్లాడుతూ గతంలో మూడు గుడ్లు ఇచ్చారని రెండు గుడ్లు మునిగిపోయాయన్నారు. అదేవిధంగా జనవరి 31వ తారీఖు నాడు మూడు గుడ్లు ఇచ్చారని, ఇచ్చిన గుడ్లు మురిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం పెడుతున్న భోజనం కూడా బాగోట్లేదని స్థానికంగా ఎంతోమంది పిల్లలు ఆకలితో ఇబ్బంది పడుతున్నారని అన్నారు.

## కాపు భవనాన్ని ప్రారంభించిన మంత్రి అమర్ నాధ్

**విశాఖపట్నం**

విశాఖ పెందుర్తి వేపగుం టలో సుమారు రెండు కోట్లతో నిర్మిం చిన శ్రీ కృష్ణ దేవరాయ కాపు సంక్షేమ సంఘ భవనాన్ని రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాధ్ ప్రారంభించా రు.మంత్రి అమర్నాధ్ తో పాటు వై.సి.పి.జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ ఇతర కాపు సంఘం నాయకులు భారీగా పాల్గొన్నారు.మంత్రి అమర్ మాట్లా డుతూ పెందుర్తిలో కాపులు అధికంగా ఉన్న నేపథ్యంలో ఇక్కడ ఒక కాపు భవనాన్ని కట్టాలనే ఉద్దేశ్యంతో పూర్తి స్థాయిలో నిర్మించడం జరిగిందని, రాష్ట్రంలో కాపుసామాజిక వర్గానికి సంబంధించి కాపు సామాజిక వర్గానికి 30 పైగా సీట్లు ఇచ్చారని గుర్తు చేశారు. కీలక పదవుల్లో సామాజిక వర్గానికి చెందిన నేతలు కొనసాగుతున్నారని అన్నారు.రాష్ట్ర స్థాయిలో జరుగుతు న్న పరిణామాల నేపద్యంలో కాపు సామాజిక వర్గానికి చెందిన నేతలు ఒకే తాటిపైకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు

## టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు ఇవ్వాలి



**కడప**

నగరంలో వివిధ ప్రాంతాల్లో టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులతో సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ అనాలోచిత విధానాలు, రివర్స్ టెండరింగ్ ల వల్ల గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన ఇళ్లను ఇంతవరకు లబ్ధిదారులకు ఇవ్వలేకపోవడం దారుణమన్నారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్ సరోజినీ నగర్ వద్ద ఉన్న టిట్కో ఇళ్లల్లో దాదాపు వెయ్యి ఇళ్ళ ఫినిషింగ్ పనులను పరిపూర్తి చేసి , మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు ఇవ్వడంలో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. చలమారెడ్డి పల్లె వద్ద 1440 టిడ్కో ఇళ్ల నిర్మాణాలను సైతం పరిపూర్తి చేయడంలో అలసత్వం కారణంగా లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. టిడ్కో ఇళ్ల కోసం లబ్ధిదారుల వాటాగా తీసుకున్న డబ్బులు, లబ్ధిదారుల పేరట బ్యాగ్రౌండ్ నుంచి తీసుకున్న రుణాలు కూడా టిడ్కో వద్ద ఉన్నప్పటికీ ఇల్లు అందజేయడానికి కాలం గడుపుతున్నారన్నారు. ఫినిషింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు సత్వరమే ఇల్లులు అప్పగించాలని ఆరవ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళనలో లబ్ధిదారులందలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు బ్రహ్మం, ఆర్ బాబు, మల్లికార్జున, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లిలో మరో పార్సిల్ టెర్మినల్

**హైదరాబాద్ :**

నగరంలో మరో రైల్వే టర్మినల్ అందుబాటులోకి రానుంది. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ స్టేషన్లపై పెరిగిన ఒత్తిడిని దృష్టిలో ఉంచుకొని గతంలో ప్రతిపాదించిన చర్లపల్లి రైల్వేస్టేషన్ విస్తరణ కోసం కేంద్రం ఈసారి రూ.70 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో తొలిదశ విస్తరణ పనులను చేపట్ట నున్నారు. రానున్న రెండేళ్లలో చర్లపల్లి టర్మినల్‌ను వినియోగంలోకి తెచ్చేందుకు దక్షిణమధ్య రైల్వే కార్యాచరణ చేపట్టింది. తొలిదశలో వచ్చే రెండేళ్లలో పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు దక్షిణమధ్య రైల్వే కార్యాచరణ చేపట్టింది. ఇప్పటికే ఈ ప్రాజెక్టు కోసం టెండర్ల ప్రక్రియను పూర్తి చేసినట్లు గురువారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజీవ్ కిషోర్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్‌కు ఈసారి కేంద్ర బడ్జెట్‌లో కొత్త రైళ్లు, లైన్‌లు, ఇతరత్రా ప్రాజెక్టుల కోసం ఎలాంటి నిధులను కేటాయించలేదు. గతంలోనే ప్రతిపాదించిన చర్లపల్లికి మాత్రం ఈసారి నిధులను కేటాయించారు. ఎంఎంటీఎస్ రెండో దశ కోసం రూ.10 లక్షలు కేటాయించారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ డెవలప్‌మెంట్ పనులను కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు జీఎం తెలిపారు. భవిష్యత్తులో వందేభారత్ రైళ్లకు హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఉంటుందని, ఇక్కడి నుంచి అన్ని ప్రధాన నగరాలకు, పట్టణాలకు ఈ రైళ్లు నడుస్తాయన్నారు. మొదటి దశలో రూ.54.58 కోట్ల అంచనాలతో పనులు చేపట్టనున్నారు. రెండు సబ్‌వేలు, 3 ర్యాంప్‌లు, 6 చోట్ల మెట్ల మార్గాలను నిర్మిస్తారు. 5 చోట్ల బ్రిడ్జి పనులతో పాటు, 2 హైలెవల్ ఐలాండ్ ప్లాట్ ఫామ్‌లను నిర్మించనున్నారు. అన్ని ప్లాట్ ఫామ్‌ల ఎత్తు, పొడవు పెంచుతారు. అన్ని ప్లాట్‌ఫామ్‌లకు మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయడంతో పాటు, ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను నిర్మించనున్నారు. మురుగునీటి కాల్వలు, ఇతర పనులను పూర్తి చేస్తారు. సుమారు రూ.62.67 కోట్ల పనులను చేపట్టనున్న పనుల్లో భాగంగా చర్లపల్లి స్టేషన్ ప్రాంగణం విస్తరణ,సీసీ రోడ్ల నిర్మాణం, విద్యుత్ సబ్‌స్టేషన్, స్టేషన్ నిర్వహణ షెడ్, తదితర పనులు చేపడతారు. 2 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, 5 ఎస్కలేటర్లు, 9 లిఫ్టులు (వాటిలో 3 సబ్‌వేల కోసం, 6 ప్లాట్‌ఫామ్‌లపైన ఏర్పాటు చేస్తారు). కొత్తగా 4 పిట్‌లైన్‌లను నిర్మించనున్నారు. పార్శిల్ షెడ్, బయో టాయిలెట్, తదితర పనులు రెండో దశలో పూర్తి చేయనున్నారు. చర్లపల్లి స్టేషన్ విస్తరణ వల్ల ప్రతి రోజు కనీసం 100 రైళ్లను నిలిపేందుకుఅవకాశం లభిస్తుంది. 50 వేల మందికి పైగా ప్రయాణికులకు ప్రయోజనం ఉంటుంది.మరోవైపు రక్షణ శాఖ పరిధిలో ఉన్న మౌలాలీ? సనత్‌నగర్ మార్గంలోని 5 కిలోమీటర్లు మినహాయించి ఎంఎంటీఎస్ రెండో దశ పూర్తయిందని జనరల్ మేనేజర్ తెలిపారు. నిధుల కొరత వల్ల రైళ్ల కొనుగోళ్లు నిలిచిపోయినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు రూ.129 కోట్లు మాత్రమే అందాయని, మరో రూ.760 కోట్లు రావాల్సి ఉందని అధికారులు వివరించారు. పెండింగ్ నిధుల కోసం ఇప్పటికే అనేక సార్లు ప్రభుత్వంతో చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. రాష్ట్రం నిధులు ఇస్తే తప్ప ఈ ప్రాజెక్టు ముందుకు వెళ్లబోదన్నారు. యాదాద్రికి ఎంఎంటీఎస్ పొడిగింపు కోసం దక్షిణమధ్య రైల్వే రూ.330 కోట్లతో ప్రణాళికలను రూపొందించింది. రాష్ట్ర ప్రభుత్వం 2/3 వంతు నిధులు ఇవ్వాల్సి ఉంది. ఈ ప్రాజెక్టుకు కూడా నిధుల కొరతే కారణమని అధికారులు స్పష్టం చేశారు

# మా పాదయాత్ర పై మళ్ళీ దాడులు చేస్తున్నారు

**వరంగల్**

మా పాదయాత్రపై మళ్లీ దాడులు చేస్తున్నారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల ఆరోపించారు. పర్వతగిరిలో మళ్ళీ సీన్ రిపీట్ చేయాలని చూశారు. మా పాదయాత్ర కవరేజ్ కి వచ్చిన మీడియా పై దాడులకు దిగారు. ప్రజల పక్షాన నిలబడటం మేము చేసినా తప్పునా..? ప్రజల సమస్యలు ఎత్తి చూపడం మేము చేసిన తప్పు నా..? ఈ పాదయాత్ర లో మేము చేస్తున్నది ప్రజల పక్షాన నిలబడటమేనని అన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నం. ప్రభుత్వం ఇచ్చిన హామీలపై మోసం ఎందుకు చేశారు అని నిలదీస్తున్నం. కేసీఅర్ మోసాలు చెప్పుకుంటూ పోతే తెల్లారుతుంది. ఈ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మీద మేము చేసిన ఆరోపణలు ప్రజలు చెప్పినవే. ఈ ఎమ్మెల్యే ఏ1 కాంట్రాక్టర్ అయ్యాడు అని చెప్పింది నిజం కాదా..? ఈ ఎమ్మెల్యే భూములు ఇవ్వక పోతే థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తాడు అనేది వాస్తవం కాదా.. ? స్వయంగా మంద కృష్ణ మాదిగ భూములు కూడా కబ్జా చేయబోయాడు అనేది వాస్తవం కాదా..? సొంత పార్టీ కౌన్సిలర్లు ఈయన అవినీతిపై నిరసన చేశారు అనేది వాస్తవం కాదా..? మీరు ఎందుకు బుజాలు తడుముకుంటున్నారు..? మీకు వాటాలు ఉన్నాయి కాబట్టి ఇంతలా భయపడుతున్నారు. ప్రజల పక్షాన నిలబడాలి అనే సోయి ఉందా ఈ ఎమ్మెల్యేలకు ..మంత్రులకు..? ప్రజల కోసం పని చేస్తున్న ఎమ్మెల్యే లు ఎవరు లేరు. వెతికి చూసినా దొరకరు. పర్వతగిరి మంత్రి ఎర్రబెల్లి సొంత ఊరు. అందుకే ఆయనను నిలదీశాం. పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా సర్పంచ్ ల పక్షాన ఏ రోజు నిలబడ్డారు చెప్పాలి. నిధులు ఇవ్వక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నిధులు ఇవ్వక పోగా ఫైనాన్స్ కమిషన్లు ఇచ్చిన నిధులు కూడా పక్క దారి పట్టించారు. నిధులు ఇవ్వరు... పనులు చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. బయట అప్పులు తెచ్చి..మంగళ సూత్రాలు తాకట్టు పెట్టీ పనులు చేయిస్తున్నారు. నిధులు సమకూరక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇదే మంత్రి వారి పక్షాన ఏనాడైనా నిలబడిండా..? . పంచాయతీలు నడపాలి అంటే బీరు సీసాలు అమ్ముకోవాలని చెప్పలేదా..? .8 ఏళ్లుగా ప్రతిపక్షాలు నిలదీయలేదు. అందరూ అమ్ముడు పోయారు. మీడియా,ప్రజలు ఏమైనా మాట్లాడితే దాడులు..కేసులు. ఇవ్వాళ మా పార్టీ మీ అక్రమాలు ఎత్తి చూపిస్తే తట్టుకోలేక పోయారు. ఇంతకాలం మీ ఆటలు సాగాయి. ఇక మీద సాగవని అన్నారు.

మీకు దమ్ముంటే మంచి పాలన అందించండి. మీ పథకాల పై డిస్కస్ పెట్టండి. పాలన చేతకాక..మాపై దాడులు చేస్తారా..? . మళ్ళీ ఒక సారి మీకు ఓపెన్ ఛాలెంజ్. మీ దాడులకు భయపడేది కాదు వైఎస్సార్ బిడ్డ. మీరు కాదు మీకంటే జేజమ్మలను చూసినా దాన్ని నేను. మీ బెదిరింపులకు భయపడేది లేదని అన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

**చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**రామడుగు**

గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేశారు. చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమిపూజ చేసి దళిత కాలనీలో ఈజీస్ నిధుల నుండీ 10 లక్షల రూపాయల కొబ్బరికాయ కొట్టి పద్మశాలి సంఘా భవనం మిగులు పనులు డి ఎం ఎఫ్ టి నిధుల న నుండి 4.60 లక్షల రూపాయలు మరియు ఓపెన్ జిమ్ డి ఎం ఎఫ్ టి నిధుల నుండి 4.60 లక్షల రూపాయల బీసీ కాలనీలో 20 లక్షలు చర్చి దగ్గర 10 లక్షల రూపాయల తో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టిన ఎమ్మెల్యే సుంకే రవిశంకర్.గ్రామంలో పొత్తూరి కనుకవ్వ ను బాగోగులు తెలుసుకున్నారు. అవ్వ బాగున్నవా బాగున్నా బిడ్డా పెన్షన్ వస్తుందా వస్తుంది ఎవరు ఇస్తున్నారు అవ్వ కేసీఆర్ ఇస్తున్నారు, కేసీఆర్ సల్లగాఉండలి బిడ్డ అని ఆశీర్వదించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పల్లెల అభివృద్ధే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.పల్లెల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తుందని, గ్రామాల్లో మిషన్ భగీరథ పథకంతో మంచినీటిని అందిస్తున్నామని, అందని గ్రామాలకు త్వరలో అందిస్తామని అన్నారు.పల్లెలు పచ్చదనంతో ఉండేందుకు హరితహారం కార్యక్రమం, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల్లో పూటిక తీపించడం జరిగిందని, నూతనంగా ఏర్పడిన గ్రామాలకు గ్రామ పంచాయితీ భవనాలను మంజూరు చేయించడం జరిగిందని, కుల సంఘ భవనాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, రైతు వేదికలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, స్మశాన వాటికలను నిర్మాణం చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జయ పాల డైరీ లో తొలగించిన కార్మికులను తీసుకోవాలి

**లేకుంటే పాల డైరీ ని ముట్టడిస్తాం**

**వివిధ పార్టీల హెచ్చరిక**

**నంద్యాల**

దాదాపు 20 సంవత్సరాల నుంచి విజయ పాల డైరీ లో పనిచేస్తున్న కార్మికులను అక్రమంగా, అన్యాయంగా తొలగించడాన్ని ,లెబర్ అధికారులు, యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం సమావేశానికి సీఐటీయు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు రఫీ, టిడిపి పార్టీ నాయకులు మధు, కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, జిల్లా నాయకులు సలాం మౌలానా, డివైఎఫ్ఐ పిడిఎస్యు, ఎస్ఎఫ్ఐ, ప్రజాసంఘాల నాయకులు లక్ష్మణ్, రఫీ,మధు లతోపాటు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, జిల్లా నాయకులు తోటమద్దులు,పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్,కోశాధికారి వెంకట లింగం,జిల్లా నాయకులు రత్నమయ్య, బాల వెంకట్, భాస్కర్, తిరుపతయ్య, సోమన్న లతోపాటు సిఐటియు కార్యకర్తలు శ్రీనివాసులు ,రంగా జైలాన్ , పాల డైరీ తొలగించిన కార్మికులు ప్రసాద్, సుబ్బయ్య, మరో 9 మంది కార్మికులు పాల్గొన్నారు .సిపిఎం, సిపిఐ, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ, టిడిపి, కాంగ్రెస్, ఐయుఎంఎల్ లతోపాటు వామపక్ష ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ అక్రమంగా అన్యాయంగా విజయ పాల డైరీ యాజమాన్యం తొలగించిన కార్మికులను విధుల్లోకి గత 18నుండి 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న విజయ పాల డైరీ కార్మికులను అకారణంగా నాలుగు నెలల కిందట తొలగించడం చాలా అన్యాయమని తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనేక సార్లు జిల్లా లేబర్ అధికారులకు, జిల్లా కలెక్టర్ గారికి, జిల్ల జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రాలు ఇచ్చిన సందర్భంగా విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చి ఇప్పటికీ నాలుగు నెలలు గడుస్తున్నా విజయ పాల డైరీ యాజమాన్యం కార్మికులను విధుల్లోకి తీసుకోవడం చాలా బాధాకరమైన విషయమని, లేబర్ అధికారులు విజయ పాల డైరీ యాజమాన్యం పై చర్యలు తీసుకోకపోవడం అధికార రాజకీయ పార్టీలకు కొమ్ము కాయడమేనని కార్మికులకు నష్టం కలిగించడమేనని, భవిష్యత్తులో అన్ని సంఘాలను కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామని ఆందోళనకు విజయ పాల డైరీ యాజమాన్యమే బాధ్యత వహించాలని వారు తెలిపారు. రాబోయే కాలంలో కార్మికులను తీసుకోవడం కోసం ఈనెల 6 నుంచి 19 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో నిరసనలు చేపట్టాలని, 20 నుండి 24వ తేదీ వరకు రిలే నిలదీక్షలు చేపడుతున్నామని, అనంతరం చలో పాల డైరీ కార్యక్రమాన్ని చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అంతటిలోపు కార్మికులను విధుల్లోకి తీసుకోకపోతే యాజమాన్య తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# సచివాలయాల సిబ్బందికి ఛైర్ పర్సన్ అవగాహన సదస్సు

**నంద్యాల**



పొన్నాపురం. రైతునగరం. ఉడుమాల్పురం. సచివాలయ ఉద్యోగులకు మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నీసా అధ్యక్షతన తో సమావేశం నిర్వహించారు. ఛైర్ పర్సన్ మాబున్నీసా మాట్లాడుతూ మీ పరిధిలో ఉన్న గ్రామాలు మున్సిపాలిటీలో కలువడం జరిగిందని . సచివాలయ ఉద్యోగులు ఇది గమనించాలని అన్నారు. టౌన్ సచివాలయ యందు ఏవిధంగా సర్వీసు ఇస్తున్నామో అలాగే మీ సచివాలయాలకు కూడా అలాగే సర్విసు ఇస్తామని తెలిపారు. అందరూ కూడా మున్సిపాలిటీ చట్టం ప్రకారం మాత్రమే పనులు చేయవలసి ఉంటుందన్నారు. అదేవిధంగా అధికారికంగా సెలవులు గాని మంజూరు అన్నీ కూడా మున్సిపల్ అధికారులే మంజూరు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. రైతునగరం. పొన్నాపురం. ఉడుమాల్పురం. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండేకల్లు ఆర్.ఎస్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**తుగ్గలి**

మండల పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్ గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు శనివారం రోజున పరిశీలించారు.ఈ సందర్భంగా పెండేకల్లు ఆర్ఎస్ జెడ్పి పాఠశాలకు విచ్చేసిన కలెక్టర్ కోటేశ్వరరావు కు గ్రామ సర్పంచ్ పాటిల్ హారిక,గౌరవ సలహాదారుడు పాటిల్ సుధాకర్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు మైకెల్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాడు నేడు పనులను పరిశీలించారు. నాడు నేడు పనులను ఏప్రిల్ నెలలోపు పూర్తిచేయాలని అధికారులకు తెలియజేశారు .రామకొండ గ్రామ పంచాయతీ మజర గ్రామమైన పెండేకల్ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు భాగంలో ఉన్న రోడ్డుకు నిధులు మంజూరు చేసి నూతన రోడ్డు వేయాలని గ్రామ సర్పంచ్ హారిక వినతిపత్రాన్ని కలెక్టర్కు అందజేశారు. ఫిబ్రవరి 11వ తేదీన పెండేకల్ ఆర్ఎస్ పాఠశాల యందు పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నామని,ఈ కార్యక్రమానికి ఈ పాఠశాలలో చదివిన హైకోర్టు జడ్జి గంగారావు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు కలెక్టర్ కు తెలియజేశారు.అనంతరం ఎద్దులదొడ్డి మరియు రామకొండ గ్రామ సచివాలయాలను పరిశీలించి, పెండేకల్లు ఆర్ఎస్ నందు జగనన్న కాలనీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మోహన్ దాస్,తహసిల్దార్ రవి, డిప్యూటీ తహాసిల్దార్ నిజాముద్దీన్, ఎంపీడీవో మహబూబ్ బాషా,ఎంఈఓ రామా వెంకటేశ్వర్లు, ఏపీవో రామకృష్ణ ,పంచాయతీ కార్యదర్శి అంకాలప్ప, వీఆర్వో వెంకట రాముడు,విద్యా కమిటీ ఛైర్మన్ నాగరాజు,ప్రధానోపాధ్యాయులు మైకేల్, పెండేకల్ భాస్కర్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకుడు వెంకటేశ్వర్లు, తుగ్గలి మల్లికార్జున పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎఫ్ బలపరిచే ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ నేతల ప్రచారం

**బద్వేలు**

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి , పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు గెలిపించి శాసనమండలిలో ప్రజా గొంతుకను వినిపించాలని సిపిఐ నాయకుల పిలుపుఈ ఏడాది మార్చి మాసంలో జరగనున్న శాసనమండలి ఎన్నికలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి ప్రజా గొంతుకను శాసనమండలిలో వినిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వి వీరశేఖర్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో విద్యార్థి దశ నుంచి ప్రజా గొంతుకై శాసనమండలిలో గలాన్ని వినిపిస్తున్న ఉపాధ్యాయుల గొంతును సైతం నొక్కాడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికార పార్టీకి వత్తాసు పలికే వారు మాత్రమే ఉండాలని దుర్మార్గమైన ఆలోచనతో చేస్తుందని వారు వాపోయారు. గత అనేక సంవత్సరాలు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పోటీ చేస్తూ ఘన విజయంతో ప్రభుత్వ శాసనమండలిలో ప్రజా గొంతుక వినిపిస్తున్న ఉద్యమ నేత కత్తి నరసింహారెడ్డి గారిని గెలిపించుకుని రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వం పాలనకు చంపమెట్టుగా నిలవాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. విద్యార్థి దశ నుండి విద్యార్థి సంఘ నేతగా సమస్యలపై ఉద్యమిస్తూ, ప్రభు త్వ ఉపాధ్యాయునిగా 28 ఏళ్లపాటు పనిచేసి, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నేతగా ఎదిగి అన్ని రకాల మేనేజ్మెంట్లకు చెందిన అధ్యాపకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎనలేని పోరాటాలు కొనసాగించి, ఎవరు అధికారంలో ఉన్న తటస్థంగా నిర్మాణాత్మకంగా ఉంటూనే నిర్మోహమాటంగా ఉపాధ్యాయ సమస్యలను ఎత్తి చూపగల ధైర్య శాలి కత్తి నరసింహారెడ్డి గారు మరి ఇలాంటి ప్రజా ఉద్యమ నేతలను మరోసారి శాసనమండలిలో గళం వినిపించడానికి ఈ ఏడాది మార్చి నెలలో జరగబోయే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లో కత్తి నరసింహారెడ్డి గారికి ఓటు వేసి భవిష్యత్తు కర్తవ్యానికి పునాదిగా నిలవాలన్నారు. అదేవిధంగా పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లో పట్టభద్రుల అభ్యర్థిగా పోతుల నాగరాజు గారు పోటీ చేస్తున్నారు వారు కూడా సామాజిక ఉద్యమ నేత విద్యార్థి దశ నుంచే అనేక పోరాటాలు నిర్వహించి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి జైలు జీవితాలు గడిపిన ఉద్యమ నాయకుడు గత 32 సంవత్సరాలుగా అనేక ప్రజా ఉద్యమాలలో భాగస్వాములై ప్రజా ఉద్యమాల నిబద్ధతుడుగా ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిని సైతం వదులుకుని సామాజిక పోరాటానికి జీవితాన్ని అంకితం చేసిన పోతుల నాగరాజు గారికి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయ,పట్టభద్రుల లోకానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి సిపిఐ బద్వేల్ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ జకరయ్య గారు ఏరియా సహాయ కార్యదర్శి కామ్రేడ్ రాజు, బద్వేల్ పట్టణ కార్యదర్శి బాలు , ఏఐటియుసి ఏరియా అధ్యక్షకార్యదర్శులు జిఎల్ నరసింహ, పివి రమణ, ఆఊఖా నాయకులు కాకిమల్ల సుబ్బరాయుడు, కే బాబు ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి ఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క హామీ నెరవేర్చలేదు-బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

**హైదరాబాద్**



శాసనసభలో బీజేపీ సభ్యుడు రఘునందన్ రావు మాట్లాడారు. అధికారంలో ఉన్నామని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న దుబ్బాక నియోజకవర్గానికి నిధులు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీసారు.. తనను గెలిపించారన్న అక్కసుతో కేసీఆర్ దుబ్బాకకు డిగ్రీ ఇవ్వలేదని, రింగ్ రోడ్డు కూడా మంజూరు చేయలేని ఆరోపించారు. స్పెషల్ డెవలెప్మెంట్ స్కీం కింద గజ్వేల్ కు రూ.890 కోట్లు, సిద్ధిపేటకు రూ.790కోట్ల నిధులు ఇచ్చిన సీఎం కేసీఆర్.. దుబ్బాక నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కుడా అమలుకు నోచుకోలేదని అన్నారు. పర్పంచులకు ప్రభుత్వం నిధులివ్వకపోవడంతో వారు ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు. ప్రగతి భవన్ ముందు ఓ సర్పంచ్ కుటుంబంతో కలిసి ఆత్మహత్యాయత్నం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చి ఎనిమిదిన్నరేండ్లు అయితున్నా ఇప్పటికీ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని రఘునందన్ ఆరోపించారు.

## గంగాపూర్ లో వెంకన్న జాతర

**అసిఫాబాద్**

కొమురం భీం అసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గంగపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర శనివారం ప్రారంభం అయింది. మూడు రోజులపాటు జరిగే ఈ జాతరకు భక్తులు భారీగా తరలి వచ్చారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు.రెండవ తిరుపతిగా విరాజిల్లుతున్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతర రెండవ కుంభ మేళ గా కొనసాగుతుంది.జాతర రథోత్సవం కోసం రాష్ట్రంలోని నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారు.రథసప్తమి రోజున ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకవచ్చిన తర్వాత కుంభ దిష్టి అనంతరం ఆలయంలోకి తీసుకెళ్లి భక్తులకు దర్శనార్థం ఆలయంలో ఉంచుతారు.దర్శనం అనంతరం జోడి రథలను ఉత్తర వహిణిగా ప్రసిద్ధి గాంచిన నది పరివాహక ప్రాంతంలో రథలను తిప్పుతారు.అనంతరం భక్తులు దర్శించుకుకుంటారు.

## కేన్సార్ అవగాహనా మారథాన్‌లో మంత్రి

**విశాఖపట్నం**

కేన్సర్ పై అందరూ అవగా హన కలిగి ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి విడదల రజని పిలుపునిచ్చారు. ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భం గా ... ఆర్.కె. బీచ్ లోని కాళీమాత టెంపుల్ వద్ద మహాత్మాగాంధీ కేన్సర్ ఆసుపత్రి ఏర్పాటు చేసిన వాక్ మార థాన్ కార్యక్రమానికి మంత్రి విడుదల రజిని ముఖ్య అతిథిగా పాల్గని కార్య క్రమాన్ని ప్రారంభించారు.వాక్ మార థన్ కార్యక్రమాన్ని బీచ్ లో కాళీమాత టెంపుల్ నుండి వైఎంసిఎ వరకు నిర్వ హించారు.ఈ సందర్భంగా మంత్రి మా ట్లాడుతూ ... కేన్సర్ వ్యాధితో ఎంతో మంది పోరాడుతున్నారన్నారని, కేన్సర్ వ్యాధి మానవులను కబళి స్తోందన్నారు. ఒక కోటి మంది వరకు కేన్సర్తో చనిపోయినట్లు చెప్పారు. తీసుకునే ఆహారం కలుషితం కావడం వలన కేన్సర్ వ్యాధి సంక్రమిస్తుందని వివరించారు.కేన్సర్ పై అందరూ అవగాహన పెంచుకోవాలని పిలుపు నిచ్చారు. ఆరోగ్య శ్రీ కి సంబంధించి ప్రసీజర్లలో 400 ప్రొసీజర్లు ఒక్క కేన్సర్ కు సంబంధించినవి ఉన్నాయని, వైద్యానికి ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు చెప్పారు.

## రెవెన్యూ అధికారుల సదస్సులో మంత్రి ధర్మాన

**విశాఖపట్నం**

రెవెన్యూ వ్యవహారాలకు సంబంధించిన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించేందుకు ఉత్తరాంధ్ర రీజనల్ రెవెన్యూ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు తెలిపారు. విశాఖలో ఉత్తరాంధ్ర రీజనల్ రెవెన్యూ ఆఫీసర్స్ కాన్ఫరెన్సు మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రారంభించారు.ఈ సద స్సుకు ఉత్తరాంధ్ర పరిధిలోని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, సీసీఎల్ఏ, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి, సర్వే అండ్ సెటిల్మెంట్ డైరెక్టర్లు సైతం ఈ సద స్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడు తూ.. రెవెన్యూ శాఖలో సంస్కరణ అమలుపై సదస్సు నిర్వహించామని చెప్పారు. వందేళ్ల తర్వాత రాష్ట్రంలో ఆధునిక సాంకేతికతతో సర్వే చేస్తున్నా మని వివరించారు.అసైన్డ్ భూములు వ్యవసాయేతర పనులకు వినియోగం పై కమిటీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భూములను వినియోగం లోకి తేవడం ద్వారా జీడీపీ పెరుగుతుందని మంత్రి ధర్మాన వివరించారు.

## న్యాయవాది వృత్తి ఎంతో పవిత్రమైనది

**నరసాపురం**

న్యాయవాది వృత్తి ఎంతో పవిత్రమైనది ఈ వృత్తిలో కొనసాగుతున్న న్యాయవాదులు న్యాయాన్ని కాపాడేందుకు చట్టాల పై పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేయాలని హై కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి,చికోటి మన్వేంద్రనాథ్ రాయ్, నైనాల జయసూర్య,సత్తి సుబ్బారెడ్డి లు అన్నారు. ఓ యం కాలేజీ పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం స్థానిక వై.యన్ కాలేజీ పిజి సెమినర్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్ లో వారు ముఖ్య అతిధులుగా పాల్గొనిమాట్లాడారు. ఈ సెమినార్ లో నర్సాపురం మరియు పాలకొల్లు బార్ కౌన్సిల్ సభ్యులు న్యాయవాదులు పాల్గొన్నారు.

## నా కొడుకు ఆచూకీ చెప్పండి

**హైదరాబాద్**

తన కొడుకు ఎన్ఎస్యూఐ నాయకుడు రితేష్ రావు ఆచూకీ చెప్పాలని, సీఎం కేసీఆర్ అన్న కూతురు రమ్యారావు డిజిపి కార్యాలయానికి వచ్చారు. అర్థరాత్రి మా ఇంటికి వచ్చిన పోలీసులు దౌర్జన్యం చేశారు. ఫ్రెండ్లీ పోలీస్ అంటారు.. పోలీసులు రక్షిస్తారా.. భక్షిస్తారా అని ప్రశ్నించారు. అరెస్ట్ చేస్తే పోలీసులు నా కొడుకు ఎక్కడున్నారో చెప్పాలి. ప్రభుత్వాన్ని.. ప్రశ్నించవద్దా.. విమర్శించవద్దా. ప్రశ్నించకపోతే ఆనాడు తెలంగాణ ఉద్యమం జరిగేదా.. తెలంగాణ వచ్చేదా అని నిలదీసారు. ఇదే టీఆరెస్ వారు ఉద్యయం ముసుగులో ఎన్నో దౌర్జన్యాలు చేశారు. దౌర్జన్యాలు చేసిన వారికి నేడు అసెంబ్లీలో రక్షణ కల్పిస్తున్నారు. రాష్ట్రంలో అసలు హోంమంత్రి ఉన్నారా.. లేరా. హోంమంత్రి ప్రజలకు, మహిళలకు భద్రతగా ఉంటారా.. తన మనవడికి భద్రతగా ఉంటారా అని అడిగారు. వెంటనే పోలీసులు.. నా కొడుకు రితేష్ రావు ఆచూకీ చెప్పాలి.. నాకు క్షమాపణ చెప్పాలని ఆమె అన్నారు. .

# నాందేడ్ సభకు సర్వం సిద్ధం

**ఆదివారం సీయం కేసీఆర్ సభ**

**నాందేడ్ :**



మహారాష్ట్రలో తొలి బీఆర్ఎస్ సభకు నాందేడ్ పట్టణం వేదికయింది. సభస్థలి వేదికను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. నాందేడ్ పట్టణంతో పాటు సభస్థలికి నలుదిక్కులా కిలోమీటర్ల మేర ఆ ప్రాంతమంతా గులాబీ బ్యానర్లు, స్వాగత తోరణాలతో నిండిపోయింది. వరుస క్రమంలో ఏర్పాటు చేసిన భారీ హోర్డింగులు, బెలూన్లు, స్టిక్కర్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.
బీఆర్ఎస్ జాతీయ పార్టీ అధ్యక్షులు, సీయం కేసీఆర్ సభకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. బీఆర్ఎస్ పార్టీ రూపాంతరం చెందిన తర్వాత జాతీయస్థాయిలో జరుగుతున్న తొలి సభ కావడంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లను చేశారు. అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యేలు జోగు రామన్న, షకీల్, టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, తదితర నేతలు గత కొన్ని రోజులుగా ఇక్కడే ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు హాజరు కాగలరని అంచనా వేస్తున్నారు. నాందేడ్ జిల్లాలోని నాందేడ్ సౌత్ ఽ నార్త్, బోకర్, నాయిగాం, ముఖేడ్, డెగ్లూర్, లోహ నియోజకవర్గాలు, కిన్వట్, ధర్మాబాద్ పట్టణాలు, ముద్కేడ్, నాయిగాం, బిలోలి, ఉమ్రి, హిమాయత్ నగర్, తదితర మండలాలలోని అన్ని గ్రామాల నుండి పెద్దఎత్తున ప్రజలు స్వచ్ఛంద తరలి వచ్చే అవకాశం ఉండటంతో అవసరమైన సన్నాహాలు చేస్తున్నారు. అంతేకాకుండా నాందేడ్ జిల్లా సరిహద్దు తెలంగాణ నియోజకవర్గలైన ఆదిలాబాద్, బోథ్, ముధోల్, బోధన్, జుక్కల్ తో పాటు నిర్మల్, నిజామాబాద్ నియోజకవర్గాల నుంచి కూడా బీఆర్ఎస్ పార్టీ నేతలు, శ్రేణులు సభకు తరలివస్తారని సమాచారం.

# సెంచరీ కొట్టిన నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర

**ఇరగాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదానం**


**నెల్లూరు**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువ గళం పేరుతో చేపడుతున్న పాదయాత్ర 100 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ ఇరు కలల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వడ్లమూడి రమేష్ చౌదరి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ బాబు ప్రారంభించిన యువగళం పాదయాత్ర శనివారంతో వంద రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలోని మూలపేట నందు వెలసి ఉన్న శ్రీ ఇరుకలల పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పేరుతో చేపడుతున్న పాదయాత్ర వంద కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వడ్లమూడి రమేష్ చౌదరి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మూలపేటలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వడ్లమూడి రమేష్ చౌదరి ఆధ్వర్యంలో నెల్లూరు గ్రామ దేవత అయిన శ్రీ ఇరుకలపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అంతకు ముందు నెల్లూరు స్వర్ణాల చెరువు వద్దనున్న స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వడ్లమూడి రమేష్ చౌదరి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఇదేం కర్మ నుంచి కాపాడేందుకు తమ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ బాబు చేపడుతున్న యువగళం పాదయాత్ర 100 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నెల్లూరు గ్రామదేవత ఆయన శ్రీ గురుకుల పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మన్నారు. అదేవిధంగా పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరిగిందని తెలిపారు. 4 వేల కిలోమీటర్ల యువగళం పాదయాత్ర ఎటువంటి ఆటంకాలు లేకుండా దిగ్విజంగా పూర్తి చేయాలని, ఈ రాష్ట్రాన్ని ఇదేకర్మ నుండి కాపాడి ప్రజలకు 2024 నుండి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలన అందించే విధంగా దేవుడు సహాయం చేయాలని ప్రార్థించినట్లు రమేష్ చౌదరి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి జెన్నీ రమణయ్య ,జిల్లా అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్, జిల్లా టిడిపి మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ అల్లాబక్షు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాతంగి కృష్ణ, మాజీ కార్పొరేటర్లు మన్యం పెంచలయ్య నాయుడు,పిట్టి సత్యనాగేశ్వరరావు, కప్పిర శ్రీనివాసులు,జిల్లా పార్టీ మీడియా సుధాకర్, ఒంటేరు శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు కప్పిర రేవతి,..సయ్యద్ ఆబిదా,సుల్తాన్ టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక తనిఖీలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీఐజీ

**తిరుపతి**



సాధారణ వార్షిక తనిఖీల నిమిత్తం శనివారం అనంతపురం రేంజ్ డిఐజీ ఎం. రవి ప్రకాష్, జిల్లా ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి తో కలసి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో బాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ విభాగాలకు చెందిన రికార్డులను అధికారుల ద్వారా సమాచారాన్ని తెలుసుకొని సిబ్బంది యొక్క సర్వీస్ పరమైన విషయాలు, సంక్షేమ విషయాలలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని పలు సూచనలు చేశారు.
అనంతరం జిల్లా స్పెషల్ బ్రాంచ్(ఞః) మరియు డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బ్యూరో(ఆఅఖీః) లను కూడా తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. స్పెషల్ బ్రాంచ్ పోలీస్ శాఖకు అతి ముఖ్యమైన సమాచార వ్యవస్థ, జిల్లాలో జరిగే అనుకొని బంద్ లు ధర్నాలు, రాస్తారోకోలు, పాస్పోర్ట్ వెరిఫికేషన్, అసాంఘిక కార్యకలాపాలు మరియు రాజకీయపరమైన అంశాలపై ముందస్తు సమాచారం సేకరించి శాంతి భద్రతల పరిరక్షణలో ముఖ్యపాత్ర పోషించాలన్నారు.
స్పెషల్ బ్రాంచ్ అంటే జిల్లా పోలీస్ శాఖకు కళ్ళు చెవులు లాంటివారు మీరు ఇచ్చే సమాచారం మేరకే ఎస్పీ గారు నిర్ణయం తీసుకుంటారు. పార్టీలతో సంబంధం లేకుండా ఉన్నది ఉన్నట్టు, జరిగినది జరిగినట్టు చెప్పాలి అప్పుడే న్యాయం చేసిన వారమవుతాం. జిల్లా వ్యాప్తంగా ముందస్తు సమాచారాన్ని సేకరించి పై అధికారులకు తెలపాలి ఎన్నికలు రాబోతున్న సందర్భంలో బాగా కష్టపడి పనిచేసి జిల్లా ఎస్పి కి మంచి పేరు తీసుకురావాలన్నారు.
డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బ్యూరో(ఆఅఖీః)ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి, డి.సి.ఆర్.బి. నందు జిల్లా వ్యాప్తంగా నమోదయ్యే కేసుల వివరాల గురించి సిఐ ని అడిగి తెలుసుకున్నారు, రౌడీలు, కేడీలు, అనుమానితుల రిజిస్టర్లు పలు రికార్డులు మొదలగునవి అలాగే జిల్లా మొత్తం కేసుల పరమై ఏ సమాచారం గురించి కావాలన్నా డి.సి.ఆర్.బి. నే ముఖ్యపాత్ర పోషిస్తుందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ విధులు నిర్వర్తించే సిబ్బంది ఎప్పటికప్పుడు నవీకరణ చేస్తూ పెండింగ్ లేకుండా సరిచూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటరావు పరిపాలన, ఏవో కిషోర్ కుమార్ ఎస్బి డిఎస్పి సురేందర్ రెడ్డి, సీఐలు రామకృష్ణ చారి, శ్రీనివాసులు, డి.సి.ఆర్.బి. సిఐ చంద్రశేఖర్ పిళ్ళై మరియు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ పై అవగాహన

**మచిలీపట్నం**

మచిలీపట్నం శుక్రవారం స్థానిక రేవతి సెంటర్ లో చిలకలపూడి సిఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించని వాహనదారులకి హెల్మెట్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. పద ఏ రూపంలో పొంచి వస్తుందో తెలియదు అని, మనం బయటకు వచ్చిన దగ్గర నుండి మన కోసం మన కుటుంబ సభ్యులు ఇంటిదగ్గర ఎదురుచూస్తూ ఉంటారని, వారిని దృష్టిలో ఉంచుకుని అయిన ప్రతి ఒక్క వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు.ఇకనుంచి హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసేవారికి తప్పనిసరిగా భారీ జరిమానా విధిస్తామని సిఐ అన్నారు.

## ట్రాక్టర్ల దొంగలు అరెస్టు

**రంగారెడ్డి**

శంకర్పల్లి, నార్సింగీ ప్రాంతాలలో ట్రాక్టర్లు దొంగతనాలను చేస్తున్న ముఠా సభ్యులను రాజేంద్రనగర్ సిసిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నలుగురు తో కూడిన ముఠా సభ్యులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 50 లక్షల విలువ చేసే 4 ట్రాక్టర్లు స్వాధీనం చేసుకున్నారు. రైతుల ఇంటి ముందు పార్క్ చేసిన ట్రాక్టర్లు టార్గెట్ చేసిన కేటుగాళ్లు, దొంగ తాళాలతో ట్రాక్టర్లు చోరీ చేస్తారు. చోరీ చేసిన వాహనాలను రాత్రికి రాత్రే మహారాష్ట్ర కు తరలిస్తారు. దొంగ పత్రాలు సృష్టించి ఇతర రాష్ట్రాలకు విక్రయిస్తారు.

## విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

**పరిగి**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నేను ఉన్నానంటు నియోజకవర్గంలో ఎక్కవ విద్యలో ఎక్కువవ ఉత్తీర్ణత సాధించాలంటు 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటిరియల్ మనోహర్ రెడ్డి అందించారు. రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి భారీ కాన్వాయ్ లతో నియోజకవర్గంలోని గ్రామాలు తిరుగుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటిరియల్ గైడ్స్ పంపిణీ చేస్తున్నారు. గడిసింగపుర్, రుప్ ఖాన్ పేట్, మిట్టకొడుర్, సుల్తాన్ పూర్, నస్కల్ గ్రామాపంచాయతీలలో పుస్తకాల పంపిణీ చేశారు.

## పిరమిడ్ ధ్యాన మందిరం ప్రారంభం

**పత్తికొండ**

పత్తికొండ పట్టణంలో గల రాజీవ్ నగర్ లో మోక్ష పిరమిడ్ ధ్యాన కేంద్ర మందిరాన్ని ప్రారంభించారు. మోక్ష పిరమిడ్ ధ్యాన మందిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పత్తికొండ మండల మాజీ ప్రజాపరిషత్ అధ్యక్షురాలు, వైయస్సార్ సిపి సీనియర్ నాయకురాలు నాగరత్నమ్మ, డిసిసి బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో గుణాకర్, పెద్దయ్య, నరసింహస్వామి, శ్రీరాములు, చిన్న ఈరన్న, సుంకన్న, మారెన్న పాల్గొన్నారు.

### హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా వైస్ చైర్మన్ గా రాకేష్

**జగిత్యాల**

సోషల్ జస్టిస్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా వైస్ చైర్మన్ గా శనిగారపు రాకేష్ ను నియమిస్తూ ఆ కౌన్సిల్ జిల్లా చైర్మన్ బొల్లి లక్ష్మణ్ నియామక పత్రం అందజేశారు. జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లక్ష్మణ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం పాటుపడాలని, ప్రజలకు హక్కులపై అవగాహన పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ జిల్లా చైర్మన్ తోకల శ్రీధర్ తోపాటు పలువురు ఉన్నారు.

### సచివాలయ సిబ్బంది యూనిఫారం తప్పక ధరించాలి

**నంద్యాల**

నంద్యాల మున్సిపల్ కార్యాలయం లో కమిషనర్ రవి చంద్రా రెడ్డి ఓ ప్రకటనలో మాట్లాడుతూ , వార్డు సచివాలయ ఉద్యోగు లు విధులకు యూనిఫారం తప్పని సరిగా ధరించి రావాలని మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి అన్నారు. ఇప్పటికే పలు మార్లు హెచ్చరికలు జారీచేసినా సచివాలయ సిబ్బందిలో పూర్తిగా మార్పు రాలేదని..ఇకపై ప్రభుత్వం స్వయంగా పంపిణీచేసిన యూనిఫారం , ధరించాలని, లేనివారిపై తగు చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరించారు..

## తెలుగువారి పుణ్యఫలం మహాకవి పోతన

**కడప**

తెలుగువారి పుణ్యఫలము పోతన భాగవతం అని మహాకవయిత్రి మొల్ల సాహితీపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డా. గానుగపెంట హనుమంతరావు అన్నారు. ఒంటిమిట్ట రాముడు భక్తులకు కొంగు బంగారం అన్నారు. శనివారం ఒంటిమిట్ట శ్రీరామక్షేత్ర మండపంలో హైదరాబాదు కు చెందిన శ్రీమతి కొడవర్తి సంధ్య రచించిన పోతన చరిత్ర, మామిళ్ళ లోకనాథం రచించిన శ్రీ కోదండ రామ శతకం గ్రంధాలను ఆవిష్కరించారు.



## అఖిల్ అక్కినేని, సురేందర్ రెడ్డి, ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ పాన్ ఇండియా మూవీ 'ఏజెంట్' ఏప్రిల్ 28, 2023న గ్రాండ్ గా విడుదల

యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్ రెడ్డిల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'ఏజెంట్' థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది. న్యూ ఇయర్ సందర్భంగా మేకర్స్ మేకింగ్ వీడియోను విడుదల చేసి ఏజెంట్‌ని వేసవిలో విడుదల చేస్తున్నట్లు చెప్పారు. తాజా అప్‌డేట్ ఏమిటంటే ఈ చిత్రం ఏప్రిల్ 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో సందడి చేయనుంది. ఈ సినిమా హాలిడే సీజన్‌లో క్యాష్ చేసుకోబోతోంది. అలాగే పాన్ ఇండియా రిలీజ్ కోసం సమ్మర్ బెస్ట్ సీజన్. వైల్డ్ యాక్షన్ గ్లింప్స్ ద్వారా మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. అఖిల్‌ని కుర్చీకి కట్టేసి, తలకు మాస్క్ కప్పారు. అతను పని చేస్తున్న ఏజెన్సీ గురించి అడిగినప్పుడు, "ఒసామా బిన్ లాడెన్, గడాఫీ, హిట్లర్" అని సమాధానమిచ్చాడు. ముఖం అంతా రక్తంతో నిండి.. తనని తాను వైల్డ్ సాలే పిలవడం క్యూరియాసిటీ పెంచింది.

విడుదల తేదీ గ్లింప్స్ చాలా వైల్డ్ గా ఉంది . అఖిల్ పాత్ర యొక్క వైల్డ్ సైడ్‌ను ప్రజంట్ చేసింది. అఖిల్ ఈ చిత్రంలో పొడవాటి, గిరజాల జుట్టుతో విభిన్నమైన గెటప్స్ లో కనిపించనున్నారు. ఈ సినిమా కోసం స్టైలిష్ మేక్‌ఓవర్ అయ్యారు. సిక్స్ ప్యాక్ అబ్స్‌తో కనిపిస్తాడు. సురేందర్ రెడ్డి ఈ చిత్రాన్ని ఇతర స్పై థ్రిల్లర్‌లకు పూర్తి భిన్నంగా రూపొందించారు.

సాక్షి వైద్య అఖిల్ కు జోడిగా నటిస్తోంది. మమ్ముట్టి కీలక పాత్రలో కనిపించనున్నారు. రసూల్ ఎల్లోర్ కెమరామెన్ గా పని చేస్తుండగా, హిప్ హాప్ సంగీతాన్ని అందిస్తున్నారు

ఈ చిత్రానికి కథను వక్కంతం వంశీ అందించారు. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా, అవినాష్ కొల్లా ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు.

అజయ్ సుంకర, దీపా రెడ్డి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా విడుదల కానుంది.

తారాగణం: అఖిల్ అక్కినేని, సాక్షి వైద్య, మమ్ముట్టి










Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950